


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 26-10-2019 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 41 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికై ప్రణాళికలు

# సిద్ధం చేయండి



- టెక్నాలజీపై శిక్షణ ఇప్పించండి
- స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు ఏర్పాటు చేయాలి
- నిధుల వినియోగ బాధ్యత ఆర్థిక శాఖకు
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

అమరావతి : విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికై నెలరోజుల్లోగా పాఠ్య ప్రణాళికలో తీసుకురావాల్సిన మార్పులు, చేర్పులపై ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మార్పులకు అనుగుణంగా టెక్నాలజీకి అవసరమైన పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడం యూనివర్శిటీల బాధ్యత అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌పై శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు మేకపాటి గౌతంరెడ్డి, ఆదిమూలపు సురేష్, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం సహ పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో నైపుణ్యాభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ యూనివర్శిటీ పరిధిలో ప్రతి తరువాయి 2లో..

# జిల్లా అభివృద్ధిపై నేడు సమీక్ష

విశాఖపట్నం: జిల్లాలోని పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై 26వ తేదిన ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో జిల్లాలో వర్షాల వలన సంభవించిన నష్టాలు, ఎన్.ఎ.ఓ.బి. రాంబిల్లి అంశము, జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపైన, విశాఖ ఉత్సవ్-2019 నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించనున్నారు.

ఈ సమావేశానికి జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఎయిర్ ఫోర్స్ అధికారులు, నేవీ అధికారులు, రైల్వే అధికారులు మరియు సంబంధిత జిల్లా అధికారులు హాజరు కానున్నారు.



### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని కలిసిన మంత్రి అవంతి

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కలసిన మంత్రి అవంతి విజయవాడలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలసి పలు విషయాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఒక వారం రోజుల్లో సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశానికి హాజరుకావాలని రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డిని కోరారు.

# కొర్రీల పేరుతో జాప్యం చేయొద్దు

### హామీల తక్షణ అమలుకై జీవో జారీ

అమరావతి : ప్రజా సంక్షేమానికై ఇచ్చిన హామీలు, ఆదేశాలు అమలు విషయంలో కొర్రీల పేరుతో జాప్యం కావడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి హామీలు, ఆదేశాలు, మంత్రివర్గ నిర్ణయాలు త్వరితగతిన అమలయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిజినెస్ రూల్స్ ప్రస్తావిస్తూ శుక్రవారం ప్రత్యేకంగా జీవో జారీ చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి హామీల తక్షణ అమలుకై అవుట్ టుడే, మోస్ట్ ఇమ్మీడియేట్, ఇమ్మీడియేట్ అనే మూడు కేటగిరీలుగా విభజించింది. ఈ క్రమంలో అవుట్ టుడే కేటగిరీ ప్రకారం సీఎం నిర్ణయం తీసుకున్న రోజే జీవో జారీ చేయాల్సి ఉంటుంది. అదే విధంగా మోస్ట్ ఇమ్మీడియేట్ కేటగిరీలో నిర్ణయం తీసుకుంటే 5 రోజుల్లోగా జీవో తరువాయి 2లో..



# రాత్రికి రాత్రే ప్రపంచ కుబేరుడయ్యాడు

వాషింగ్టన్: హాంకాంగ్‌కు చెందిన ఓ 24 ఏళ్ల కుర్రాడు రాత్రికి రాత్రే ఆసియాలోనే అత్యంత ధనవంతుల జాబితాలో చోటు సంపాదించాడు. వివరాల్లోకి వెళ్తే.. సైనో బయోఫార్మాస్యూటికల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సీ పింగ్, చేంగ్ లింగ్ చెంగ్‌ల కుమారుడు తరువాయి 2లో..

### ఆర్థిక మోసాలకు పాల్పడే వారిపై

# కఠిన చర్యలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం



అమరావతి : ఆర్థిక మోసాలకు పాల్పడే వారికి సకాలంలో శిక్షలు పడేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం దర్యాప్తు సంస్థలను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఎల్వీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన రిజర్వు బ్యాంకుకు సంబంధించి 17వ రాష్ట్ర స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. మోసాలకు పాల్పడే నకిలీ చిట్‌ఫండ్ కంపెనీలు, తరువాయి 2లో..

# అమరావతిలో రాజధాని కడతారా? లేదా?

- కొత్తగా ఉద్యోగాలివ్వాలి గానీ ఉన్నవి తీసేయకూడదు
- ఇసుక సరఫరాపై ఇప్పటికీ స్పష్టతలేదు
- బొత్స వెటకారంగా మాట్లాడుతున్నారు
- నిర్ణయాలు స్పష్టంగా ఉండాలి
- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్



మంగళగిరి: రాష్ట్రంలో ఇసుక కొరత సమస్యతో లక్షలాది మంది కార్మికులు పనుల్లేక బాధపడుతున్నారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తంచేశారు. వైకాపా ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు ఇవ్వాలి గానీ ఉన్న ఉద్యోగాలను తీసేయకూడదని అన్నారు. అసలు అమరావతిలో రాజధాని కడతారా? లేదా? స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరువాయి 2లో..

### సీఎం జగన్ భార్య భారతితో హీరో మహేష్ భార్య నమ్రత భేటీ

అమరావతి: ఏపీ సీఎం జగన్ భార్య వైఎస్ భారతితో, సినీ నటుడు మహేష్‌బాబు సతీమణి నమ్రత భేటీ అయ్యారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెం గ్రామాన్ని మహేష్‌బాబు దత్తత తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ గ్రామంలో తరువాయి 2లో..





### సీఎం జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

తాడేపల్లి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సమావేశమయ్యారు. శుక్రవారం తాడేపల్లిలోని జగన్ నివాసంలో వంశీ కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి సీఎం జగన్‌తో వంశీ చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు పేర్నినాని, కొడాలి నానిలు పాల్గొన్నారు. అంతకముందు బీజేపీ ఎంపీ సుజనా చౌదరితో వంశీ భేటీ అయిన సంగతి తెలిసిందే. తరువాయి 2లో..



# 'రైతు భరోసా' సొమ్ము రైతుకు వేగంగా అందించాలి

### అధికారులు, బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

విశాఖపట్నం: రాష్ట్రంలోని పేద రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా మొత్తాన్ని ప్రతి రైతుకు తక్షణం అందజేసే విధంగా చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ అధికారులు, బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన,సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడి కొరకు ఉద్దేశింపబడిన రూ.13000 వెంటనే రైతుకు చేరాలని, వ్యవసాయ పనులకు విత్తనాలు ఎరువులు కొనుగోలుకు ఉపయోగపడాలి అన్నారు. ప్రభుత్వం నుండి సొమ్ము విడుదల అయినప్పటికీ వివిధ సాంకేతిక కారణాలతో అర్హులైన రైతుల ఖాతాలకు జమ కాకపోవడం వలన కొంతమంది రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారన్నారు. మట్టిలో, ఎండలో కాయకష్టం చేసి పంట పండిస్తున్న రైతుకు అందరూ సహకారం అందించాలన్నారు. వారం రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మండలాల వారీగా లబ్ధిదారుల జాబితాలను బ్యాంకులకు పంపిస్తామని, ఆధార్ నెంబర్లు బ్యాంక్ అకౌంట్ లను పరిశీలించి లబ్ధిదారుల ఖాతాలలో భరోసా సొమ్మును జమ చేయాలని కోరారు. సమస్య పరిష్కరించేందుకు అధికారుల బృందాలను ఏర్పాటు చేశామని, ఓపిక, సహనం వహించి వారికి సహకరించాలన్నారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధన లను అనుసరించి ఆధార్ సీడింగ్ చేసి ఖాతాలో తప్పక జమ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్, జీవీఎంసీ కమిషనర్ డా.జి. సృజన, ఐటీడీఏ పి ఓ డి.కె.బాలాజీ, డిఆర్డిఎ పిడి వి. విశ్వేశ్వరరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంభేరుపురం పాఠశాలకు రేడియో బహుకరణ



పాఠశాల ప్రధానోపాధ్యాయులకు రేడియో బహూకరిస్తున్న విద్యాకమిటీ ఛైర్మన్

చోడవరం : మండలంలోని అంభేరుపురం మండల పరిషత్తు ప్రాధమిక పాఠశాలలో విందాం నేర్చుకుందాం కార్యక్రమానికి విద్యార్థులకు వినియోగించుకునేందుకు పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ రేడియోను బహుకరించారు. దీనిని పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియోపతి మందుల పంపిణీ



విశాఖపట్నం : ఎలయన్స్ క్లబ్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా పూర్ణామార్కెట్ దరి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో జ్వరాలు, డెంగ్యూ జ్వరాలు రాకుండా ఉచితముగా హోమియోపతి మందులను పంపిణీ చేశాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలియెన్స్ విడిజి పి.వెంకట రావు హాజరయి ఉచిత హోమియోపతి మందుల పంపిణీని ప్రారంభించినారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత వాతావరణానికి తరచూ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నది కనుక వాటిని నిర్మూలించడానికి జ్వరాల బారిన పడకుండ ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన సంస్థ ప్రతినిధులను అభినందించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం కార్య నిర్వహణాధికారి పి.వి.ఎ.వి.ఎస్. భానురాజా, ఎలియెన్స్ క్లబ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు. దేవస్థానంలో దుర్గాలమ్మ వారి దర్శనానంతరం విచ్చేసిన భక్తులకు హోమియోపతి మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, సంస్థ అధ్యక్షులు కె. మధు బాబు, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి జె.లక్ష్మణరావు, సంస్థ ప్రతినిధి ఎ.ఉమా మహేశ్వరరావు, ఎలయన్స్ క్లబ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇకపై నాటుసారా కాస్తే లక్ష రూపాయలు జరిమానా

## తమకే పాపమూ తెలియదని అంటున్న పెద్ద బొడ్డేపల్లి మహిళలు



నర్సీపట్నం : ఇకపై పెద్ద బొడ్డేపల్లిలో నాటుసారా తయారుచేయడం, అమ్మడం వంటి పనులు చేస్తే లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తామని లేదా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని తాసిల్దార్ శ్రీనివాసరావు ముద్దాయిలకు తెలిపారు. ఎక్సైజ్ సీఐ సంతోష్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు గంజాయి నాటు సారా తయారు చేయడం అమ్మకాలు చేసిన 34 మంది మహిళలను పెద్ద బొడ్డేపల్లి నుండి తాసిల్దారు వద్ద హాజరు పరిచారు. వీరందరికీ బైండోవర్ చేస్తూ తాసిల్దారు సంతకాలు చేశారు .ఇది ఇలా ఉండగా తమకు ఏ పాపం తెలియదని ఎప్పుడో చేసిన పనికి ఇప్పుడు తనను అన్యాయంగా తీసుకువచ్చారని మహిళలు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ విలేకరులతో మాట్లాడుతూ మరో నలభై మందిని మరికొద్ది రోజుల్లో బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం స్వయంగా మద్యం అమ్మకాలు షాపులు ప్రారంభించిన నాటి నుండి ఈ 34 మందిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఉన్నారని ఆయన అన్నారు .ఈ ప్రాంతంలో సారా తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పులుపు ఊటలను ధ్వంసం చేశాంఅన్నారు. ఎవరు దొరకలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రినాధునికి అన్న ప్రసాదానికి 1 లక్ష విరాళం



సింహాచలం: సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ ప్రాంతానికి చెందిన ఎ.కృష్ణారావు అనే స్వామి భక్తుడు 1లక్ష 116 రూపాయలు విరాళం ను స్వామి అన్నప్రసాధంగాను సమర్పించారు ఈ చెక్ ను శుక్రవారం నాడు ఆయన కుటుంబ సభ్యులు సమేతంగా ఆలయ అధికారి దాసరి బంగారు నాయుడుకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# హక్కులు ఉల్లంఘిస్తే చర్యలు



భీమునిపట్టణం: హక్కులు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జాతీయ మానవహక్కులు, మహిళా శిశు అభివృద్ధి కమీషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అడిదం శేషగిరిరావు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తనను విశాఖ పట్టణం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమన్ చైల్డ్ డెవలప్మెంట్ కమీషన్ రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్ అఖిల్ శర్మ ఈ ఉత్తర్వులు జారీ చేసారని అన్నారు. మానవహక్కుల ఉల్లంఘన పై ఫిర్యాదుల ద్వారా, జైళ్ళను,వసతిగృహాలను తనిఖీలు చేయడం తన బాధ్యతని చెప్పారు. పోలీసులు ఫిర్యాదులు స్వీకరించక పోయిన తప్పుడు కేసులు బనాయించిన తమ దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. అంతే కాకుండా బాలకార్మికులచేత వెట్టి చాకిరీ చేయించిన, అత్యాచారాలు ,ర్యాగింగ్ పై అవగాహన, వివిధ సామాజిక రుగ్మతల పై చైతన్యం కలిగినటువంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇవియే కాకుండా కారాగారంలో ఉన్న ఖైదీలను హింసించిన, ఎస్.సి,ఎస్.టి లపై హత్యాచారాలకు పాల్పడిన తమ దృష్టికి తీసుకుని తేవాలని. తమ దృష్టికి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వాటిని నేషనల్ హ్యూమన్ రైట్స్ హ్యూమన్ చైల్డ్ డెవలప్మెంట్ కమీషన్ దృష్టికి తెలియజేయడం తన బాధ్యత అని అన్నారు. ఫిర్యాదులు తెలియజేయాలంటే 9985988876, నంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఈ నెల 29న చిత్ర లేఖనం పోటీలు

భీమునిపట్నం : నెహ్రూ జయంతి సందర్భంగా ఆరు, ఏడు, ఎనిమిది తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 29 మంగళవారం యువ బారత్ భీమిలి విశాఖ వారి ఆద్వర్యంలో చిత్ర లేఖనం పోటిలు నిర్వహిస్తున్నామని భీమిలి శాఖ కన్వీనర్ సంకురుభుక్త.జోగారావు తెలియజేశారు. చిత్ర లేఖనం అంశం ప్లాస్టిక్ నిషేధం కాలుష్య నివారణ,విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 29 మంగళవారం ఉదయం పది గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణము లో నిర్వహిస్తామని ఈ పోటిలలో విజేతలకు నవంబర్ 14 న బహుమతులు అందజేస్తారని కన్వీనర్ జోగారావు తెలిపారు.

# వంతెన పనులు వేగవంతం చేయండి

రాజాం : రాజాం-పొగిరి గ్రామాలు మద్య 2వ మైలురాయి వద్ద నిర్మాణం జరుగుతున్న వంతెన పనులు వేగవంతం చేయాలని జిల్లా జేసీ శ్రీనివాస్ ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం వంతెన వద్దకు చేరుకుని వరదలు కారణంగా పక్కనే ఉన్న రహదారి మీదుగా సాగుతున్న ప్రయాణాలుపై ఆరతీశాదరు. ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకున్నారు. వెంటనే రహదారిని బాగుచేయించి రవాణా కష్టాలును తప్పించారు. అప్పట్టి వరకూ నిలిచిపోయిన రాజాం-శ్రీకాకుళం ప్రాంతాలు మద్య నిలిచిపోయిన ఆర్‌టీసీ రాకపోకలును పునరుద్ధరించారు. అనంతరం ఆర్అండ్‌బీ అధికారుల వద్ద వివరాలు సేకరించి వంతెన నిర్మాణం వేగవంతం చేయాలని, అవసరమైన నిధులు వెంటనే విడుదలచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాలరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికై ప్రణాళికలు సిద్ధం చేయండి

పార్లమెంటులో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీ అంటే రాష్ట్రవ్యాప్తంగా 25 స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు ఏర్పాటు చేయాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం పాఠ్యప్రణాళికలో మార్పులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. చదువు పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగం, ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. (చదవండి : హామీల తక్షణ అమలుకై ఏపీ సర్కారు ప్రత్యేక జీవో) ఇందుకోసం ఐటీఐ, పాలిటెక్నిక్, బీకాం సహా డిగ్రీ కోర్సులు, ఇంజినీరింగ్ విద్యార్థులకు అదనంగా ఏడాదిపాటు అప్రెంటిస్ చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అప్రెంటిస్ పూర్తి చేసిన తర్వాత కూడా ఇంకా శిక్షణ అవసరమనుకుంటే.. మళ్లీ నేర్పించాలని అధికారులకు తెలిపారు. ఆ తర్వాతే పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో స్కిల్ డెవలప్‌మెంట్, ఉపాధి శిక్షణ కార్యక్రమాలపై విడివిడిగా నిధులు ఖర్చు చేయడాన్ని నిలిపివేయాలి. నిధుల వినియోగ బాధ్యతలను ఆర్థిక శాఖకు అప్పగిస్తున్నాం. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి రూపురేఖలు కూడా మారాల్సిందే. గ్రామ సచివాలయాల వారీగా నైపుణ్యం ఉన్న మానవ వనరుల మ్యాపింగ్ జరగాలి. స్థానికంగా వారి సేవలను వినియోగించుకునేలా ఒక యాప్‌ను రూపొందించాలి. దీని వల్ల ప్రజలకు నైపుణ్యం ఉన్న మానవవనరులు అందుబాటులోకి వస్తాయి అని సీఎం జగన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు నెలరోజుల్లోగా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కొర్రీల పేరుతో జాప్యం చేయొద్దు

జారీ చేయాలి. ఇక ఇమ్మీడియేట్ కేటగిరీలో నిర్ణయం తీసుకున్నట్లయితే 15 రోజుల్లోగా జీవో జారీ కావాలి. ఈ మేరకు వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది.

## అమరావతిలో రాజధాని కడతారా? లేదా?

శుక్రవారం ఆయన్ను ఇసుక లారీ యజమానులు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇసుక సరఫరా పునరుద్ధరణ జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఇసుక లారీల యజమానులు తనను కలిసి బాధపడ్డారనీ.. ఇసుక రవాణా ఆగిపోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారని వెల్లడించారు. ప్రభుత్వ విధానం వల్ల తమ కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన చెందుతున్నారని పవన్ తెలిపారు. ఇసుక కొరత ప్రభావం అన్ని వర్గాల ప్రజల పైనా ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని జనసేనాని స్పష్టంచేశారు. ప్రభుత్వ పరిపాలన తీరు చాలా బాధను కల్గిస్తోందన్నారు. ప్రజల సమస్యల్ని దృష్టిలో పెట్టుకొని స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఇసుక ఆన్లైన్ బుకింగ్ అర్ధరాత్రి పూటే ఎందుకు? అని ప్రశ్నించారు.

రాజధాని ఉందో, లేదో తెలియదు.. బొత్స వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు... రాయలసీమ నుంచి లాయర్లు వచ్చి కలిశారు. హైకోర్టు తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని అడుగుతున్నారు.

రాయలసీమ నుంచే ఎక్కువ మంది సీఎంలు వచ్చారు. రాష్ట్ర విభజన దగ్గర నుంచి ఇప్పటిదాకా సమస్యలు తీరలేదు. రాజధాని ఉందో లేదో తెలియదు. మంత్రి బొత్స వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. కోపాలు, తాపాలు ఉంటే రాజకీయాల్లో చూసుకోండి. మీ నిర్ణయాల వెనుక కోట్ల మంది ప్రజలు ఉన్నారని మరచిపోవద్దు. హైకోర్టులో కప్పు టీ కూడా దొరకడం లేదు.. బెంచీలు కూడా లేవు. సరైన వసతుల్లేవు. అసలు రాజధాని కడతారా? కట్టరా? హైకోర్టును రాయలసీమకు తరలిస్తారా? ఇలాంటి అంశాలను స్పష్టంగా తెలియజేయాలి. వీటిపై గందరగోళం ఆపండి. సమస్యలు పరిష్కరించకపోతే ఈ ప్రజలు మిమ్మల్ని శిక్షిస్తారు అని పవన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆ జీవో పై కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం!

ఇసుక సంక్షోభంతో 30 లక్షల మంది రోడ్డున పడ్డారు. కానీ ఇసుక సరఫరా పై ఇప్పటికీ స్పష్టతలేదు. తెదేపా తప్పులు సరిదిద్దే క్రమంలో కొత్త సమస్య సృష్టించారు. 8వేల ఇసుక లారీలు కొత్తగా ఇస్తామని చెబుతున్నారు. ఈ లారీలకు జీఎస్టీ తగ్గించాలని ఏకంగా 488 జీవోను తీసుకొచ్చారు. ఇలా జీవో తేవడం సరికాదు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తాం అని పవన్ అన్నారు.

## ఆర్థిక మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

ఇతర ప్రైవేటు ఆర్థిక సంస్థలపై సకాలంలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక మోసాలను అరికట్టేందుకు సంబంధిత కేంద్ర, రాష్ట్ర విభాగాలు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అలాగే వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్ కంపెనీల్లో ప్రజలు పొదుపు చేసే సొమ్ముకు భరోసాగా నిలబడాలని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసే రీతిలో వివిధ ఆర్థిక సంస్థలు జారీ చేసే ప్రకటనలను నిరంతరం పరిశీలించడంతోపాటు.. ఎప్పటికప్పుడు ఆడిటింగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో రిజర్వు బ్యాంకు రీజనల్ డైరెక్టర్ సుబ్రతా దాస్, ఆర్థిక, హోంశాఖల ముఖ్య కార్యదర్శులు ఎస్ ఎస్ రావత్, కిశోర్, కేంద్ర రాష్ట ప్రభుత్వ ఏజెన్సీల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ భార్య భారతితో హీరో మహేష్ భార్య నమ్రత భేటీ

అభివృద్ధి పనులకు నమ్రత ప్రభుత్వ సహకారం కోరినట్లు తెలిసింది. గ్రామం ఫౌండేషన్ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు నమ్రత భారతికి వివరించారు.

తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసానికి వెళ్లి భారతితో నమ్రత భేటీ అయ్యారు. మహేష్ బాబు తండ్రి, సినీ నటుడు కృష్ణ స్వగ్రామం బుర్రిపాలెం. ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న మహేష్ బాబు ఇప్పటికే పలు అభివృద్ధి పనులు పూర్తి చేయించారు. కొత్తగా కొన్నింటికి శ్రీకారం చుట్టారు. ఈ గ్రామ అభివృద్ధి బాధ్యతలను నమ్రత చూసుకుంటున్నారు.

## *రాత్రికి రాత్రే ప్రపంచ కుబేరుడయ్యాడు*

ఎరిక్ త్సేకు కంపెనీలో ఐదవ వంతు మూలధన షేర్లను అంటే సుమారు 3.8బిలియన్ డాలర్ల రూపాయలు లభించాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఫోర్బ్స్ ప్రకటించిన 550 అత్యంత ధనవంతుల జాబితాలో చోటు లభించడం విశేషం. అయితే, సంపన్న జాబితాలో ఇతను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రఖ్యాత దర్శకుడు స్పీల్‌బర్గ్‌ల కంటే కూడా ముందు వరుసలోకి వచ్చేశాడు. ఎరిక్ త్సే సయోటల్‌లో జన్మించాడు. తన విద్యాభ్యాసాన్ని బీజింగ్, హాంగ్‌కాంగ్‌లో పూర్తి చేశాడు. ఇతడికి ఎగ్జిక్యూటివ్ బోర్డ్ కమిటీలో చోటు లభించింది. కాగా, సంవత్సరానికి ఐదు లక్షల డాలర్లను బోనస్‌గా పొందనుండడం విశేషం. మరోవైపు ఎరిక్ త్సేకు కుబేరుల జాబితా పట్ల పెద్దగా ఆసక్తి లేదట.

# వెన్నలపాలెంలో బెల్టషాపులపై అవగాహన సదస్సు

## ముఖ్య అతిథిగా అన్నపూర్ణ హాజరు



పరవాడ : పరవాడమండలము వెన్నలపాలెం గ్రామంలోగల ఎసి కళ్యాణమండపంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖఅద్వర్యంలో బెల్ట్ షాపులు మరియు నాటుసారా నిర్మూలనపై అవగాహన సదస్సును ఏర్పాటుచేసారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సూపరిడెంట్ అన్నపూర్ణ ముఖ్యఅతిథిగా హాజరైన్నారు. అనంతరము అమె మాట్లడుతూ ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి పాదయాత్రల్లో ఇచ్చిన హమీల్లో మద్యపానని ర్మూలనఒకటి. ఈమద్యపానాన్ని దశలవారీగా నిర్మూలించడమే జగన్ మెహన్ రెడ్డిముఖ్యఉద్దేశమనీ అన్నారు. దీంట్లో బాగంగాప్రభుత్వ మద్యందుకాణాలును ఏర్పాటుచేసామనీ తెలిపారు.వైసిపి రాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు మాట్లడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు మరియు నాటుసారా ఎవరైనా అమ్మితే వెంటనే ఎక్సైజ్ శాఖకు పిర్యాదుచేయాలనీ కోరారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ సూపరిడెంట్ ప్రసాద్ ,ఎక్సైజ్ సిఐ శ్రీనువాసురావు,తహశీల్దార్ గంగాదర్ రావు,ఎంపిడిఒ కరుణాకుమారి,ఈఒఅర్ డి పద్మజ,ఎక్సైజ్ ఎస్ ఐ రాజారావు,వైసిపి జిల్లాప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు, వైసిపి మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,ఎఫ్ సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు మరియు మండలములో గల గ్రామవాలంటర్లు తథితర్లు పోల్గోన్నారు.

# నేడు శ్రీకాకుళం జిల్లాలో మంత్రి పర్యటన

శ్రీకాకుళం: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ శనివారం జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా కలెక్టర్ జె.నివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5.48 నిమిషాలకు ఫలక్ నుమా ట్రైన్ లో ఆమదాలవలస వస్తారని, అక్కడి నుండి మబుగాం చేరుకుని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొంటారని ఆ ప్రకటన లో తెలిపారు.

# గురువులకు శిక్షణ... నిష్ఠా కార్యక్రమం...



యానాం : విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేసేందుకు దేశ వ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నిర్ణయించింది. నిషా (నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ స్కూల్ హెడ్స్, టీచర్స్ హోలిస్టిక్ అడ్వాన్స్ మెంట్స్) పేరిట ప్రత్యేక పథకాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కలిపి సుమారు 42,00,00కి శిక్షణ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్టోబరు 14వ తేదీ, సోమవారం యానాం విద్యాశాఖ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులందరికి సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. రెండు విడతలుగా నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం మెదటి బ్యాస్ 14.10.2019 సోమవారం నుంచి 18.10.2019 శుక్రవారం వరకు నిర్వహించారు. రెండవ బ్యాచ్ 21.10.2019 సోమవారం నుంచి 25.10.2019 శుక్రవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాద్, సర్వశిక్షాభియాన్ ఎడిపిసి కమిడి ప్రభాకర్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ విద్యాశాఖాధికారి మాట్లాడుతూ వివిధ అంశాలలో బోధనా పద్ధతులలో రాబోయో కాలంలో వచ్చే అధునూతన అంశాలలో పూర్తిస్థాయిలో సన్నద్ధం కావలసిన అవసరం ఉపాధ్యాయులకు ఉందని ఆయన అన్నారు.

**ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం లక్ష్యం** : విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన పెంపు వారిని సంపూర్ణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం శిక్షణాంశాలు : 1. చక్కగా చదువకోవడం, ఆరోగ్యంగా ఉండంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. 2. గ్రంధాలయ, పర్యావరణ, యువజన క్లబ్బుల నిర్వహణ, పెరటి తోటల పెంపకం. 3. నాయకత్వ లక్షణాలను అలవర్చడం. 4. కృత్రిమ మేథ, వృత్త్యంత శిక్షణ, పర్యావరణంపై అవగాహన పెంపు 5. ఫోక్సో చట్టం, దివ్యాంగుల హక్కులతో పాటు, లైంగిక వేధింపులకు గురి కాకుండా పిల్లలకు అవగాహన కల్పించడం. ఈ శిక్షణ కార్యక్రమానికి డిల్లీ వెళ్ళిన స్టేట్ రీసోర్స్ పర్సన్ పంపన లక్ష్మణ ప్రవీన్, కీ రిసోర్స్ పర్సన్లు నున్నా సురేష్ కుమార్, పెసల జయరామయ్య, సిహెచ్ వి శ్రీరామ్, కె.వి. సుబ్బారావు, వి.వి.వెంకటకృష్ణలు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించినందుని వారిని సన్మానించడం జరిగింది. అనంతరం ఈ శిక్షణ గూర్చి ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకుని, సర్టిఫికేట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో సుమారు 215 మంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్వశిక్షా అభియాన్ సిబ్బంది పువ్వల రాజారామ్ మోహనరావు, పిల్లి రుద్రరామ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తరరైల్వే**

**సవరణ**

**విషయం:** బహిరంగ టెండరు ప్రచురణ విధంగా టెండరు ప్రకటన నెం. 06కు 2019-20 క్ర.సం.04 కొరకు సవరణ ప్యాసింజర్ ఎస్కలేటర్‌కు ప్రొక్యూర్‌మెంట్

| క్ర.సం | టెండరు నెం. | తెరుచు తేది | మార్చబడిన తెరుచు తేది |
|---|---|---|---|
| 1 | 12.19.5080 | 15.11.2019 | ఐఆర్ఐపిఎస్ వెబ్‌సైట్‌లో ఇప్పటికే ఉన్న టెండర్‌లో అప్‌లోడ్ చేసిన సవరణ ప్రకారం సవరించిన టెండర్ షరతులతో టెండర్ యొక్క విషయం చదవండి. |

ఆసక్తికరమైన పార్టీల వారు దయచేసి వివరాల కొరకు అదే వెబ్‌సైట్: www.ireps.gov.in లో అప్‌లోడ్ చేయబడింది. చూసుకోగలరు. **3442/19**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

**ఉత్తరరైల్వే**

టెండరు నోటీసు నెం. 08/2019-2020 తేది: 24.10.2019

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌ల ఆహ్వానం**

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ- 110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం. | టెండరు నెం. | వివరణ | పరిమాణం | ముగింపు తేది |
|---|---|---|---|---|
| 01. | 11191076 | కోచ్‌ల కొరకు స్టెయిన్‌లెస్ స్టీల్ ఎయిర్ రబేక్ పైప్ | 4582 మీటర్లు | 19.11.2019 |
| 02 | 07190473 | ఎల్‌హెచ్‌బి కోచ్‌ల కొరకు అడుగు దశ పూర్తి | 1414 నెం.లు | 22.11.2019 |
| 03 | 02191505ఎ | వి డీప్ గ్రూవ్ యాక్సిల్ పులే పూర్తి | 664 నెం.లు | 28.11.2019 |
| 04 | 07190466 | నోర్-బ్రేమ్స్ డబ్ల్యూఎస్‌పి పద్ధతి కొరకు సర్క్యూట్ బోర్డు పిబి03ఎ | 43 నెం.లు | 29.11.2019 |
| 05 | 09171038సి | సింథిటిక్ ఎనమెల్ ఇంటీరియర్ అంతర్గత తెలుపు | 28334 లీటర్లు | 29.11.2019 |
| 06 | 09171029ఎ | సాధారణ పద్ధతి కొరకు అల్యూమినియం పెయింట్ | 41860 లీటర్లు | 29.11.2019 |

**గమనిక** : అమ్మకందారులు పూర్తి వివరాల కొరకు ఐఆర్ఐపిఎస్ సైట్ **www.ireps.gov.in** లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. 2. మ్యాన్యువల్ ఆఫర్లను ఆమోదించబడవు. **ఫ్యాక్సు నెం. 011-23384008 ఇ-మెయిల్:** **cos@nr.railnet.gov.in** **3441/19**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# ఎకో ఫ్రెండ్లీ దీపావళిని జరుపుకోవాలి

## విఎంఆర్డిఏ చైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్



సిరిపురం: ప్రజ్వలవాణి వెల్ఫేర్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో దివ్యాంగులు తయారు చేసిన దీపపు కుందులు, కొవ్వొత్తులు, జనపనార బ్యాగ్‌లు, పర్యావరణ హితమైనవని, వీటిని వాడటం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని విఎంఆర్డిఏ చైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం విఎంఆర్డిఏ కార్యలయం వద్ద ప్రజ్వలవాణి వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించి, దీపావళి కుందులను, జనపనార బ్యాగ్‌లను చైర్మెన్ కొనుగోలు చేశారు. ప్రజ్వలవాణి సంస్థ అధ్యక్షుడు సుచిత్ర రావు మాట్లాడుతూ దివ్యాంగులతో ఎకో ఫ్రెండ్లీ దీపావళి సామగ్రిని తయారు చేయించి అనేక సంస్థలలో స్టాల్స్ ను ఏర్పాటు చేశామని, ప్రజలనుండి చక్కని మద్దతు లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయ , విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు తదితర్లు పాల్గొన్నారు. అనంతరం మర్యాద పూర్వకంగా కలిసిన ఎం.పి లావు కృష్ణ దేవరాయను చైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు, కమిషనర్ పి. కోటేశ్వర రావు దుశ్శాలువతో సత్కరించారు.

# చైనా లక్ష్మీ టపాసులను కాల్చవద్దు



విశాఖ సిటీ : చైనా లక్ష్మీ టపాసులను కాల్చవద్దంటూ స్థానిక కురుపాం మార్కెట్‌దరి హిందూ జన జాగృతి సమితి ఆధ్వర్యాని నిరసన కార్యక్రమం జరిగింది. చైనా టపాసులలో నిషేధిత పొటాషియం క్లోరైడ్‌ను ఎక్కువ పరిమాణంలో వాడటం వల్ల ఆస్తమా రోగాలు వస్తున్నాయని, పాకిస్తాన్‌కు సపోర్టు చేస్తున్న చైనా వస్తువులను (చైనా దీపాలు, విద్యుత్ దీపాలు మొ.) కొనడం వల్ల చైనా ఆర్థికంగా బలపడి మన దేశంపై దాడి చేయాలని చూస్తున్నది. చైనా వస్తువులను కొనడం అంటే మన ఆయుధంతో మనమే కొట్టుకోవడం ఔతుంది.

అలాగే పవిత్రమైన దీపావళి రోజు లక్ష్మీ దేవత గల చిత్రపటానికి పూజ చేసి అదే రోజు సాయంత్రం అదే చిత్రమున్న లక్ష్మీ ఫోటో గల టపాకాయలు కాల్చడం ధర్మ ద్రోహం ఔతుంది. అప్పుడు అమ్మవారి కృప దొరుకుతుందా....?

# దీపావళి-కార్తీకమాసం దీపోత్సవములు

భీమునిపట్నం : ఈనెల 26 నుంచి 28వరకు స్థానిక శ్రీకృష్ణ ఆలయంలో దీపావళి-కార్తీక దీపోత్సవ పూజా మహోత్సవములు నిర్వహించనున్నట్లు వేణుగోపాల జగన్నాధస్వామి దేవాలయాల వంశపారంపర్య అర్చకులు రొంపిచెర్ల సింగారాచార్యులు అన్నారు. నరక చతుర్దశి సందర్భంగా ఈనెల 26న సాయంత్రం 5.30 కు నరకాసుర దహనం, శ్రీకృష్ణునికి తైలాభ్యంగనం, పంచామృతాభిషేకములు జరగనున్నట్లు తెలిపారు. 27న సాయంత్రం 5.30కు సామూహిక కుంకుమార్చనలు,యమతర్పనం జరుగునని, అదేవిధంగా 28 న సాయంత్రం 5.35కు కార్తీక దీపోత్సవ పూజా మహోత్సవాలు సందర్భంగా బ్రహ్మశ్రీ ముక్కాముల వేంకట లలిత కామేశ్వరరావు మాష్టర్ సమర్పించిన ఇత్తడి ఏకోత్తర శత దీప వృక్షమునకు కార్తీక దామోదర పూజ, ఆకాశ దీపారంభం, ప్రసాద వితరణ అంతే కాకుండా భజనా కార్యక్రమం జరుగుతాదని భక్తులు అందరూ రావాలని ఆయన కోరారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి

## విశాఖ జిల్లా అర్బన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో..



విశాఖ సిటీః శుక్రవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆఫీస్ పంజాబ్ హోటల్ జంక్షన్ నందు ఘనంగా చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం యువజన అధ్యక్షులు వెంపటాపు నూకరాజు మాట్లాడుతూ మన కుల దైవం జయంతి ఘనంగా జరుపుకోవడం చాలా శుభదినం అని, ప్రతీ ఒక్క నాయిబ్రాహ్మణుడు కూడా జరుపుకున్న పండగ అని చెప్పడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు మాట్లాడుతూ మన కుల దైవం మొట్టమొదటి ఆయుర్వేదిక్ వైద్యునిగా వైద్య నారాయణగా మహర్షి ధన్వంతరి జయంతి జరపడం శుభ దినం అని చెప్పడం జరిగినది. విశాఖ అర్బన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు చల్లపల్లి అప్పల రాజు మాట్లాడుతూ మన కుల ఆరాధ్యదైవం మహర్షి ధన్వంతరి జయంతి జరుపుకోవడం విశాఖ అర్బన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరపున రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ప్రధాన కార్యదర్శి జి సన్యాసి రావు, వర్కింగ్ అధ్యక్షుడు వీరేశ్వర త్రినాధ్, సిటీ యువజన అధ్యక్షుడు కోడూరు గణపతిరావు, రాష్ట్ర సహాయ కార్యదరిశ గోవాడ సురేష్ కుమార్, ఆతాన సుబ్బారావు, బైల్‌పూడి సన్యాసిరావు, పతివాడ రామకృష్ణ, చింత ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సాధికారిక సర్వే త్వరితగతిన చేయాలి

## రైతుల పాతబాకాయిలను వై.యస్.ఆర్. రైతు భరోసాలో తగ్గించకుండా బ్యాంకర్లకు సూచించాలని ఆర్డిఓలకు ఆదేశాలు

### ఆర్డిఓలు, తహసిల్థార్లు, ఎంపిడిఓలు, ఎ.ఓలతో వైయస్ఆర్ రైతు భరోసాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : ప్రజా సాధికారిక సర్వే త్వరితగతిన పూర్తిగా వించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఆర్డిఓలు, తహసిల్థార్లు, ఎంపిడిఓలను ఆదేశించారు. వై.యస్.ఆర్. రైతు భరోసా పై శుక్రవారం ఆర్డిఓలు, తహసిల్థార్లు, ఎంపిడిఓలు, వ్యవసాయాధికారులు, తదితరులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల బ్యాంకు ఖాతాలకు జమ అయిన వై.యస్.ఆర్. రైతు భరోసా పైకమును రైతులకు పాత ఋణాలు చెప్పి బ్యాంకర్లు తగ్గిస్తున్నారని, అలాంటి వారికి చెప్పాలని ఆర్డిఓలను ఆయన ఆదేశించారు. జిల్లాలో వైయస్ఆర్ రైతు భరోసా ఇంకా అందని రైతులు 25 వేల 774 మంది ఉన్నారని, ఇందులో ఇన్ ఏక్టివ్ లో ఉన్న రైతుల బ్యాంకు ఖాతాలను ఏక్టివ్ చేయించాలని, తప్పుడు ఆధార్ సీడింగ్ ను సరిచేయాలని, ప్రజా సాధికారిక సర్వే అవ్వని కేసులను త్వరితగతిన చేయించాలని ఆర్డిఓలను ఆయన ఆదేశించారు. రైతు భరోసా అందని రైతుల వివరాలను గ్రామ వాలంటీర్ల సహాయంతో పరిశీలంచాలన్నారు. మండల స్థాయిలో తహసిల్థార్లు, ఏమైనా సమస్య ఉంటే వెంటనే జాయింట్ కలెక్టర్ కు తెలిపాలని చెప్పారు. వచ్చే బుధవారం నాటికి రైతులందరికి పేమెంట్లు అయిపోవాలన్నారు. తప్పుడు ఆధార్ సీడింగ్, ప్రజా సాధికారిక సర్వే లు అవ్వక ఎస్.సి.,ఎస్.టి., బి.సి.లకు చెందిన రైతులకు వైయస్ఆర్ రైతు భరోసా పేమెంట్లు ఆగిపోయాయని, వాటిని త్వరితగతిన చేయాలని పేర్కొన్నారు. పి.ఎస్.ఎస్. సర్వే చేసిన సమయంలో సంబంధిత వారు లేకపోతే మరో సారి చూడాలని లేకపోతే సంబంధీకులతో ఎం.పి.ఇ.ఓ., వి.ఆర్.ఓ.లు సంతకం చేసిన కాపీని తీసుకోవాలని చెప్పారు. భర్త మరణిస్తే భార్యకు, భార్య మరణిస్తే భర్తకు వైయస్ఆర్ రైతు భరోసా వర్తింపజేయాలని చెప్పారు. ఎవ్వరూ లేకపోతే కుటుంబ సభ్యుల సమ్మతితో కుటుంబంలో ఎవరికో ఒకరికి లేదా లీగల్ హెయిల్ ఎవరు తీసుకువస్తే వారికి వర్తింపజేయాలని తెలిపారు. పేమెంట్లు అన్నీ వచ్చే బుధవారం నాటికి పూర్తిచేయాలని చెప్పారు. వైయస్ఆర్ రైతు భరోసా అధికారుల తప్పిదంవలన రైతులకు అందలేదని మాట రాకుండా చూసుకోవాలని, అలా వస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఎంపిఇఓలు, ఎఇఓలు రైతుల్లో అవగాహన కల్పించాని ఆయన వివరించారు. అనంతరం ఎవరి వద్ద ఎన్ని పెండింగ్ లో ఉన్నవి, పి.ఎస్.ఎస్. సర్వే ఎన్ని చేయాలి, తదితర వాటిపై ఆర్డిఓలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు జివియంసి కమీషనర్ డా. జి.సృజన, ఐ.టి.డి.ఎ. పి.ఓ. డి.కె. బాలాజి, జిల్లా జాయింట్ కలెక్టర్-2 ఎం.వి. సూర్యకళ, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి, వ్యవసాయ శాఖ జె.డి. మళిఖార్జనరావు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా డివిజన్, మండలాలకు సంబంధించిన అధికారులు విశాఖపట్నం ఆర్డిఓ పెంచల కిశోర్, అనకాపల్లి ఆర్డిఓ సీతారామారావు, నర్సీపట్నం ఆర్డిఓ గోవిందరావు, పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేష్, తహసిల్థార్లు, వ్యవసాయాధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఇఓలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీని సందర్శించిన ప్రముఖులు

## వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో ఆత్మీయ భేటీ





ఆంధ్ర విశ్వ కళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని శుక్రవారం ఉదయం ఇన్‌కంటాక్స్ విభాగం అడిషనల్ కమీషనర్ బి.సత్యనారాయణ రాజు సందర్శించారు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై వీసీతో చర్చించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డిని అభినందించారు. కడప పూర్వ శాసన సభ్యులు జి.ద్వారకానాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కలిసారు. వీసీ ప్రసాద రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

# సిట్‌ల పేర ప్రజా జీవితాలతో ఆటలాడొద్దు

- గత సిట్ రిపోర్టును వెంటనే బహిర్గతం చేయాలి
- నిర్ధారించిన దోషులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం : విశాఖలో జరిగిన వేలాది ఎకరాల భూ కుంభకోణాలపై గత తెలుగుదేశం ప్రభుత్వం వేసిన సిట్ కమిటీ సమర్పించిన రిపోర్టును రద్దు చేసి తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరొక సిట్ కమిటీని నియమించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ చర్య వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఇది ప్రజల జీవితాలతో చలగాటమాడటమే. తక్షణం గత సిట్ కమిటీ రిపోర్టును బహిర్గత పర్చాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఆ రిపోర్టులో దోషులుగా నిర్ధారించిన వారిపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నది.

విశాఖ నగర చుట్టు ప్రక్కల ఉన్న 14 మండలాల్లో జరిగిన భూ ఆక్రమణలపై మరింత లోతైన దర్యాప్తు జరపాలి. ప్రస్తుతం నియమించిన సిట్ విచారణ పరిధిని జిల్లా వ్యాప్తంగా జరిగిన భూ ఆక్రమణాలకు విస్తరించాలి. ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలన్నింటిపై చర్యలు తీసుకోవాలి. పెందుర్తి మండలం



ముదపాక, రామవరం, మధురవాడ, భీమిలి తదితర ప్రాంతాల్లో రాజకీయ నాయకులు నడిపిన భూ ఆక్రమణలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.


## విదేశాలు వెళుతున్న భారతీయ కార్మికులకు ఒక ముఖ్యమైన సలహా

- విదేశాల్లో ఉద్యోగం పొందడం కొరకు విదేశాంగ మంత్రాలయం వద్ద నమోదు కాబడ్డ ఏజెంట్ల ద్వారా మాత్రమే వెళ్ళండి.
- నకిలీ ఏజెంట్ల ద్వారా వెళ్ళవద్దు. వెళితే మీరు చిక్కుల్లో పడతారు.
- వెళ్లే సమయంలో ఎవరైనా వ్యక్తి ద్వారా ఇవ్వబడ్డ వస్తువు తీసుకోవద్దు. మీరు చిక్కుల్లో పడవచ్చు.
- మీరు ఏ ఉద్యోగం కోసం వెళుతున్నారో, దానిలో తప్పకుండ శిక్షణ పొంది వెళ్ళండి.

"విదేశాల్లో ఉద్యోగాన్ని పొందండి. సురక్షితంగా వెళ్ళండి. శిక్షణ పొంది వెళ్ళండి."

విదేశానికి వెళ్ళగానే భారతీయ రాయబార కార్యాలయాన్ని సంప్రదించండి.

భారత రాయభార కార్యాలయం విదేశాలలో మీ స్నేహితుడిగా పనిచేస్తుంది

davp 14106/11/0007/1920

మరింత సమాచారం కోసం మా టోల్ ఫ్రీ నంబర్ 1800113090 ను సంప్రదించండి

విదేశాంగ మంత్రాలయం ద్వారా ప్రజాహితం కొరకు జారీ


# ఆర్థిక, సామాజిక అభివృద్ధికి బ్యాంకులే కీలకం

## జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం: గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలంటే బ్యాంకు సేవలు కీలకమని జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవుతాయన్నారు. వైయస్సార్ రైతుభరోసా, వాహన మిత్ర, రైతు రుణాలు డ్వాక్రా రుణాలే కాకుండా స్వయం ఉపాధి పథకాలు, ఇంకా కొత్తగా వచ్చే వైయస్సార్ ఆదర్శం అమ్మ వడి నవోదయం మొదలైన పథకాలు అమలు బ్యాంకుల ద్వారానే జరుగుతుందన్నారు. కాబట్టి బ్యాంకులు లాభాపేక్షే కాకుండా సేవా దృక్పథంతో పని చేయాల్సి ఉందన్నారు. పట్టణ పారిశ్రామిక ప్రాంతాలలో ఎన్ని శాఖలు ప్రారంభించినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో బ్యాంకు సేవలు మరింత విస్తృతం అవ్వాలని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో బ్యాంకులు వారి శాఖలు ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వపరంగా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. రానున్న కాలంలో డి ఆర్ డి ఎ ద్వారా రూ 782 కోట్లు, మెప్మా ద్వారా రూ రెండు కోట్లు, యూ సి డి ద్వారా రూ 243 కోట్లు జీవీఎంసీ రూ 11 కోట్లు స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీ రుణాలు బ్యాంకుల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డీకే బాలాజీ మాట్లాడుతూ పెద్ద మండలాలైన హుకుంపేట, గూడెంకొత్తవీధి మండలం ఙ్గగూడెంకొత్తవీధి మండలాలలో కేవలం ఒక్క బ్యాంకు ఉన్నది అని చెప్పారు. బ్యాంకులకు అవసరమైన భవనాలు, రక్షణ కల్పిస్తామన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ యల్ శివ శంకర్ జీవీఎంసీ కమిషనర్ సృజన డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు, యు సి డి పి డి శ్రీనివాసరావు లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, వివిధ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం వైద్య కళాశాల క్రీడా దినోత్సవం



సాగర్‌నగర్: గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం తేది: 25-10-2019న వందలాది మంది వైద్య విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక విద్యనుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు చదువుతో పాటు క్రీడలకు విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడా స్ఫూర్తి యువత జీవితంలో లక్ష్య సాధనకు ఉపయోగపడగలదన్నారు. క్రీడలలో పాల్గొనడం శారీరక ధృడత్వంతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని తెలిపారు. క్రీడలతో పాటు ఎన్‌సిసిలో ప్రవేశం పొందడం ద్వారా విద్యార్థులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించగలదన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడలో ప్రోత్సహించడానికి వీలుగా గీతంలో అంతర్జాతీయ స్థాయి క్రీడా సదుపాయాలు అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతి పద్మజ తదితరులు పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీలలో విజేతలైన వైద్య విద్యార్థులకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ బహుమతలను అందజేశారు.

# విజయభాను సంపాదకీయం

## ఓటమికి ఇదే కారణం

మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తి, వ్యవసాయ సంక్షోభ ప్రభావం స్పష్టంగా వ్యక్తమయ్యాయి. మహారాష్ట్రలో అధికార కూటమి అధిక సీట్లు సాధించుకొని అధికారాన్ని కాపాడుకోగలిగినప్పటికీ, గతంలో పోలిస్తే సీట్ల సంఖ్య భారీగా తగ్గింది. హర్యానాలోనైతే 75 సీట్లు ఆశించిన బీజేపీ మెజారిటీకి అవసరమైన 46 స్థానాలు కూడా సాధించుకోలేకపోయింది. ఒకటి అరా మినహాయిస్తే పలు మీడియా సంస్థల ఎగ్జిట్ పోల్స్ బీజేపీ రెండు రాష్ట్రాల్లో విజయదుందుభి మోగిస్తుందని, భారీ సీట్లు సాధిస్తుందని వెల్లడించాయి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వ సంక్షోభంలో పడి పోటీ ఇవ్వలేకపోతున్న భావన కలిగించాయి. మహారాష్ట్రలో ప్రతిపక్ష శిబిరం నుంచి భారీగా బీజేపీలోకి చేరికలు సాగుతున్నాయనే వార్తలు వెలువడ్డాయి. ప్రతిపక్షం నిశ్శేషమైందనీ, యుద్ధానికి ముందే ఓడిపోయిందనే అభిప్రాయం ఏర్పడ్డది. బీజేపీతో పోలిస్తే ప్రతిపక్షం బలహీనంగా ఉన్నమాట నిజమే. పోటీ అసమానుల మధ్య సాగినట్టు కనిపించింది. కానీ ఎవరు ఎంత బలవంతులనేది నిర్ణయించేది ఓటర్లే అనేది ఈ రెండు రాష్ట్రాల ఎన్నిక లు మరోసారి గుర్తు చేశాయి. బీజేపీకి సీట్లు మాత్రమే కాదు, ఓట్ల శాతం కూడా భారీగా తగ్గిపోయింది. గత లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని మొత్తం పది సీట్లను బీజేపీ గెలుచుకున్నది. ఒక్క సీటు తెచ్చుకోని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో అధికారం అందుకోవడానికి ప్రయత్నిస్తున్నది. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఎన్సీపీ పునాదు లు పదిలంగానే ఉన్నాయి. అధికార కూటమికి బలమైన పోటీని ఇవ్వడం విశేషం. హర్యానా శాసనసభలోని మొత్తం 90 స్థానాలలో 75 గెలుచుకోబోతున్నట్టు బీజేపీ నాయకు లు ప్రచారం సాగించారు. ఎగ్జిట్ పోల్స్ కూడా బీజేపీ దాదాపుగా 70 స్థానాలు తెచ్చుకుంటుందని వెల్లడించాయి. కానీ నలభై స్థానాల దగ్గరే ఆగిపోయింది. బీజేపీ ఓట్ల శాతం భారీగా తగ్గిపోవడం కూడా గమనార్హం. లోక్‌సభ ఎన్నికల లో బీజేపీకి 58 శాతం ఓట్లు లభించాయి. ఈ సారి 36 శాతం మాత్రమే తెచ్చుకోగలిగింది. 22 శాతం ఓట్లు తగ్గడంతో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు పరాజయం పొందారు. హర్యానాలోని 31 అసెంబ్లీ స్థానాలలో జాట్‌లకు తిరుగులేని ఆధిపత్యం ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా కూడా రాజకీయంగా పట్టుగల సామాజిక వర్గమిది. ఈ జాట్ వర్గమంతా బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించడమే ఆ పార్టీకి శాపంగా మారింది. బీజేపీ జాట్ వర్గానికి చెందని వ్యక్తిని ముఖ్యమంత్రి పీఠంపై ప్రతిష్ఠించడంలో తప్పేమీ లేదు. కానీ ఆ పార్టీ వ్యవహారసరళి ఒక సామాజిక వర్గాన్ని వ్యతిరేకిస్తూ, మిగతా కులాలను కూడగడుతున్న రీతిలో సాగింది. ఈ వైఖరే బీజేపీ ప్రాభవాన్ని దెబ్బకొట్టింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పుల్వామా, బాలాకోట్ ఘటనలను ప్రచారం చేసుకోవడం, జాతీయస్థాయిలో ప్రత్యామ్నాయ కూటమి లేదా నాయకుడు కనిపించకపోవడం బీజేపీకి అనుకూల ఫలితాలు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలలో ఈ జాతీయ అంశాలు ప్రాధాన్యం పొందుతాయా అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. ఈ సారి కూడా బీజేపీ కశ్మీర్ అంశాన్ని ప్రచారానికి ఎక్కువగా ఉపయోగించుకున్నది. కానీ అసెంబ్లీ ఎన్నికలలో మోదీ నాయకత్వం, దేశ భద్రత అనేవి ప్రధానాంశాలుగా ముందుకురాలేదు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో జరిగిన అసెం బ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ అస్త్రాలు పనిచేయలేదు. ప్రజల మనోభావాలను రెచ్చగొట్టడం ద్వారా మాత్రమే అధికారాన్ని కాపాడుకోవాలనే పోకడ ఎల్లవేళలా పనిచేయదని బీజేపీ పెద్దలు గ్రహించాలె. కులాల లెక్కలు కట్టి కూడగట్టడమనే పద్ధతి దీర్ఘకాలంగా పార్టీకి చెరుపు చేస్తుంది. దేశాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. వ్యవసాయ సంక్షోభం ఇందులో ప్రధానమైనది. గ్రామీణ ప్రాంతంలో సంప్రదాయ జీవన విధానం ధ్వంసమైంది. నిరుద్యోగం పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో అనేక ఉద్యమాలు పుట్టుకవస్తున్నాయి. బీజే పీ ఇప్పటికైనా సామాజిక-ఆర్థిక సమస్యలపై దృష్టిసారించాలె. కాంగ్రెస్ పార్టీ కూడా నాయకత్వ లోపంతో ఎక్కువకాలం నెట్టుకురావడం తగదు. రాజకీయ పక్షానికి ప్రతి ఎన్నిక ఒక యుద్ధం వంటిది. ప్రతిదానికి తగిన వ్యూహంతో ముందుకురావాలె. కాంగ్రెస్ నాయకత్వం ఎన్ని తప్పులు చేసినా పార్టీ పునాది మాత్రం దృఢంగానే ఉన్నది. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో బీజేపీ తరపున అనేకమంది సీనియర్ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ పదహారు సభ ల్లో, అమిత్ షా 25 సభల్లో పాల్గొన్నారు. కానీ రాహుల్‌గాంధీ ఏడు సభల్లో మాత్రమే పాల్గొన్నా రు. పైగా ఆయన కార్యకర్తలను ఉత్తేజితులను చేయలేరనేది తెలిసిందే. సోనియాగాంధీ ఒక్క సభ లో కూడా పాల్గొనలేదు. కాంగ్రెస్ నాయకత్వం హర్యానాలో జేజేపీతో పొత్తు పెట్టుకోగలిగితే బీజేపీ స్థానాలు ఇంకా తగ్గిపోయేవి. దేశంలో ఒక బలమైన ప్రతిపక్ష కూటమి లోపం లోక్‌సభ ఎన్నికల సందర్భంలోనే కనిపించింది. ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ, ప్రాంతీయ పార్టీలు కృషిచేయాలి.

# యధేచ్ఛగా కలప అక్రమ రవాణా

**- దొంగలతో పారెస్ట్ సిబ్బంది కుమ్మక్కు - వ్యాపారులదే.. ఇష్టారాజ్యం**



దేవరాపల్లి : ఇంటి దొంగను ఈశ్వరుడేనా పట్టలేడు అన్న చందంగా మారింది. పారెస్ట్ సిబ్బంది పనితీరు, వారి కనుసన్నల్లో అంతా జరిగిపోతున్న, ఏమిపట్టనట్టు వ్యవహరించిన సిబ్బంది పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కళ్లముందే విలువైన అటవీ కలపకు కాళ్ళ వస్తున్నాయని గిరిజనులు ఆరోపిస్తు న్నారు. ఈ కథనానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. దేవరాపల్లి, అనంతగిరి మండల పరిధిలోని పారెస్ట్ ప్రాంతాల్లో యథేచ్ఛగా అక్రమ కలప రవాణా వ్యాపారం సాగుతుంది. దీన్ని అరికట్టాల్సిన అటవీశాఖ సిబ్బంది, వ్యాపారులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి చూసీచూడనట్లు వ్యవహరి స్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. పారెస్ట్ సిబ్బంది తో ఉన్న చనువును ఆసరా చేసుకున్న ఈ దొంగ వ్యాపారులు కివర్ల, జలాడా, కుడియా గ్రామాల అటవీ భూముల నుంచి ఎటువంటి అను మతులు లేకుండా టేకు, గంద్ర, బిళ్ల రకాలైన విలువైన కలప దుంగలతో పాటు అక్కడక్కడా దొరికిన రోజ్‌ఉడ్డు కలపను ఇష్టానుసారంగా తరలించుకు పోతున్నా రన్నా విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమ కలప రవాణాకు దారి చూపే సూత్రధారి జీనబాడు గార్డ్ ఎం. చిట్టిబాబునని, ఆయ నపై పలు ఆరోపణలు విని పిస్తున్నాయి. తెనుగు పూడి పారెస్ట్ అధికారిగా పని చేస్తున్న ఎం. రమేష్ కుమార్ అనారోగ్యం కారణంగా సెల వులో ఉన్నారు. ఈయన స్థానంలో ఇంచార్జ్ పారెస్ట్ అధికారిగా రాజ్ గోపాల్ సెప్టెం బర్ లో బాధ్యత చేపట్టారు. అప్పటి నుంచి ఈయన పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలనే అక్రమ కలప రవాణా వ్యాపారం దర్జాగా సాగుతుందని గుసగుసలు వినబడు తున్నాయి. టింబర్ మిషన్ల వద్ద టేకు కర్రలు కోసేందుకు అనుమతులు లేకపోయినప్పటికీ టేకు కర్రా కోత జరుగుతుంది. అటవీ శాఖ సిబ్బంది చేతివాటమే.. అటవీ కలప అక్రమ రవాణా కు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఎప్పటికైనా పారెస్ట్ ఉన్నతాధికారులు అటవీ సంపదను కాపా డేందుకు చర్యలు తీసుకోవాలని దేవరా పల్లి, అనంతగిరి మండలాల గిరిజనులు కోరు తున్నారు. ఈ విషయమే ఇంచార్జ్ పారెస్ట్ అధికారి రాజ్ గోపాలను వివరణ కోరడానికి గత రెండు రోజులుగా ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# ఆర్.టి.సి. సేవలను భక్తులు వినియోగించుకోవాలి

**ఆర్.టి.సి.డిప్యూటీ సి.టి.ఎం. ఎన్.శ్రీనివాసరావు**

శ్రీకాకుళం: ఆర్.టి.సి. భక్తుల సౌకర్యార్థం అందిస్తున్న సేవలను సద్వినియోగ పరచుకోవాలని ఆర్.టి.సి. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆర్.టి.సి. కాంప్లెక్సు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందువులకు అతి పవిత్రమైన కార్తీకమాసంలో పంచారామ శైవక్షేత్రాల సందర్శనను, శబరిమల యాత్రల సందర్శనకు ప్రత్యేకంగా ఆర్.టి.సి బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నవంబరు 11 వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 20 వ తేదీ వరకు అయ్యప్ప భక్తుల కోసం శబరిమల యాత్రకు బస్సులను వేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం, 40 మంది కెపాసిటీతో అల్ట్రా డీలక్స్ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, ఈ బస్సులలో గురుస్వాములతో సహా ఏడుగురికి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిగిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి, పాలకొల్లు, సామర్లకోట, భీమవరం పంచారామ శైవ క్షేత్రాల సందర్శనకు కూడా బస్సు సౌకర్యాన్ని కలిగిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ క్షేత్రాలను ఒకే రోజు దర్శించుకునే సౌలభ్యాన్ని ఆర్.టి.సి. కలిగిస్తున్నదన్నారు. ఆదివారం సాయంత్రం అన్ని బస్ స్టేషన్లలోను 5 గం.లకు బస్సులు బయలుదేరి, సోమవారం నాడు దేవాలయాల సందర్శన అనంతరం రాత్రి వారి గమ్యస్థానానికి చేర్చడం జరుగుతుందన్నారు. జిల్లాలోగల స్థానిక పంచారామాలైన శ్రీముఖలింగం, రావివలస, కళ్ళేపల్లి, సంగమేశ్వరం, ఉమారుద్రకోటేశ్వర ఆలయాల సందర్శనకు కూడా బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక పంచారామాల దర్శనానికి ఉదయం బయలుదేరి రాత్రి సమయానికి గమ్యస్థానానికి చేర్చడం జరుగుతుందన్నారు. దేవాలయాల విశిష్టత, స్థల పురాణాలను తెలుసుకునేందుకు వీలు కలిగించామన్నారు. బస్సులలో ప్రయాణించే భక్తులకు ముందుగా దర్శనం కోసం కూడా ఏర్పాటు చేసామని తెలిపారు. ఆర్.టి.సి. ప్రయాణం సురక్షితం, సౌకర్యంగా వుంటుందని భక్తులంతా సద్వినియోగపరచుకోవాలని వివరించారు. అనంతరం బ్రోచర్ ను విడుదల చేసారు.

ఈ కార్యక్రమంలో 1వ డిపో మేనేజరు వి.ప్రవీణ, 2వ డిపో మేనేజరు టి.కవిత, పి.ఆర్.ఓ. బి.ఎల్.పి.రావ్, సి.ఐ.లు వి.రమేష్, బి.ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చడం మహోన్నత కార్యక్రమం

శ్రీకాకుళం: ఆకలిలో అలమటించే వారిపట్ల సమాజం ప్రత్యేక దృష్టి కలిగి ఉండాలని జిల్లా పౌరసంబంధాల అధికారి (డిపిఆర్ఓ) ఎల్.రమేష్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆశయాల్లో ఒకైటన ఆకలితో ఉన్నవారికి ఆహారం (ఫీడ్ ద హంగర్) కార్యక్రమం క్రింద లయన్స్ క్లబ్ కార్యదర్శి నారా ఈశ్వర రావు జన్మ దినోత్సవం సందర్భంగా చంపాగల్లీ వీధిలోగల నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మధ్యాహ్నం భోజనాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పాల్గొన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం మహోన్నతమైన కార్యక్రమం అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని పేర్కొంటూ ప్రపంచ వ్యాప్తంగా రోజుకు టన్నుల కొద్దీ ఆహారాన్ని వృధా చేస్తున్నారని చెప్పారు. కోట్లాను మంది ఆకలితో అలమటిస్తున్నారని వృధాను నివారించి వారికి ఆహారాన్ని అందించడం వలన ఒక జీవితం నిలబడుతుందని పేర్కొన్నారు. జీవరాశికి ఆహారం తీసుకోవడం జీవనంల ప్రధాన భాగమని ఆహారం లేనపుడు కలిగే అనర్థాలను అందరూ గుర్తెరగాలని అన్నారు. ఈశ్వర రావు జన్మ దినోత్సవం సందర్భంగా పేద పిల్లలకు ఆహారం అందించడం సంతోషకమరని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలను జన్మ దినోత్సవం లేదా ఇతర శుభ దినోత్సవాలలో పాటించి పేదల కడుపు నింపడానికి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ఆయన కోరారు. లయన్స్ క్లబ్ మంచి సేవా నిరతి కలిగిన సంస్థ అని సమాజ హిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

లయన్స్ అధ్యక్షులు నటుకుల మోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పేద పిల్లలకు ఆహారాన్ని అందించడంలో కలిగే సంతృప్తి భిన్నంగా ఉంటుందని అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు, ఇతర పేదలకు ఆహారాన్ని అందించుటకు సంకల్పించామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్రకమాలు చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# కవి సమయం

## ‘మహిమలు’

చతుర్ధశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కొరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : ఆశ్వయుజ ; తిథి : త్రయోదశి ప.2.06; ఉత్తర ఉ.7.27; హస్త తె.5.49; ప.వ.3.16ల 4.45.

**శనివారం 26-10-2019**

**మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

**వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

**సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

**తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

**వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.


**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

**మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

## సంకీర్తన



**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణ దేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రిత మవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## 10వతరగతి మార్కుల లిస్టు పడిపోయినది

యానాం మెట్టకూరు వంశీకృష్ణ కాలనీకి చెందిన సేశెట్టి శ్రీసాయి కోటేశ్వరరావుకు చెందిన 10వ తరగతి మార్కుల లిస్టు నెం. 1408114264 పడిపోయినది. ఈ నెల 18వ తేదీన వంశీకృష్ణకాలనీ నుండి ఆఫీసు పని నిమిత్తం యానాం వస్తుండగా మెట్టకూరు ఏటిరోడ్డు మార్గంలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడలఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.
సేశెట్టి శ్రీసాయి కోటేశ్వరరావు
సన్ ఆఫ్ ఎస్. శ్రీనివాసరావు
డోర్ నెం. 1-8-050
వంశీకృష్ణకాలనీ,
మెట్టకూరు, యానాం.
ఫోన్ నెంబర్ :
7995312676

## వదలని వరద కష్టాలు

రాజాం : వాయుగుండం కారణంగా అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న తుఫాన్ వర్షాలు కారణంగా వచ్చిన వరదలకు రైతులు ఇబ్బం దులు పడుతున్నారు. ఇప్పట్టికీ పలు ప్రాంతాల్లో వరద నీరు పొలాల్లో చేరి రైతులుకు ఆందోళన కల్గిస్తుంది. వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం ఏర్పడింది. పంట నష్టం పై అధికారులు ఆరా తీస్తున్నారు.

సంతకవిటి మండ లంలో సిరిపురం వద్ద రెల్లిగెడ్డ వంతెన పూర్తిగా ఒక వైపు బాగం కొట్టుకుపోయింది.

### యాదవ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా
## శ్రీనివాస్ యాదవ్

చీడికాడ : విశాఖ రూరల్ జిల్లా యాదవ సంఘం యువజన విభాగం అధ్యక్షుడుగా మండలంలోని మల్లాం తాజా మాజీ సర్పంచ్ గొలగాని శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. మల్లాంలో జరిగిన సంఘ సమావేశంలో సభ్యులు శ్రీనివాస్‌ను ఎంపిక చేసుకున్నారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు ఒమ్మి శ్రీనువాసుకి అందించారు. ఈ సందర్భంగా సంఘ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ అన్నారు.

## కూలిన పూరిళ్లులు

ఎస్.రాయవరం : గత రెండు రోజులుగా కురుస్తున్న వానకు బంగారమ్మ పేటలో 5 పూరిళ్లు నేలమట్టమయ్యాయి. ముందస్తు జాగ్రత్తగా ఇంటిలో వుంటున్న వాళ్లు అప్రమత్తంగా వేరే ఇంట్లోకి వెళ్ళడంతో ప్రమాదం తప్పింది. గ్రామస్తుల్లో ఆర్.వరహాలమ్మ, సి.హెచ్.నల్లమ్మ, ఎ.నల్లబ్బాయి, రాజన్న వారి ఇల్లులు నేలమట్ట మయ్యాయి. తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

### దీపావళి సామానుల
## షాపులు పెట్టడానికి సమావేశం

భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ అయిదు కార్మిక సంఘాలు నాయకులు శుక్రవారం సమావేశమయ్యారు.ఈ సమావేశంలో దీపావళి కి మందుగుండు సామానుల షాపులు పెట్టడానికి వ్యాపారస్తులు యూనియన్ నాయకులతో సంప్ర దించగా గ్రౌండ్ లో ప్రజలకి ఇబ్బంది లేకుండా పెట్టుకోవాలని నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా 17 షాపులు పెడుతున్నట్లు వ్యాపారస్తులు తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాలు నాయకులు జీరు వెంకటరెడ్డి, చిల్ల వెంకటరమణ, మునకాల ఆదినారాయణ, రాము, ఈశ్వరరావు, రామ్ పైడయ్య, ఆర్.ఎస్.ఎన్.మూర్తి, అప్పల నాయుడు, రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అందరూ శాంతిభావనతో ఉండాలి

రాజాం : విద్యార్థులు అంతా శాంతిబావనంతో మెలగాలని రాజాం జీఎంఆర్ డీపీవీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కేవీఆర్‌కే ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్కూల్‌లో ఐక్యరాజసమిది అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులుకు పలు అంశాలు వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించారు. అనంతరం దీపావళి పండగ సందర్భంగా అవగాహన కల్పించి, జాగ్రత్తగా దీపావళి పండగ నిర్వహించుకునే విధానాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఈనెల 27న వడ్డాదిలో
## ఆర్మీ అవగాహనా ర్యాలీ

చీడికాడ : ఈనెల 27వతేదీ ఆదివారం వడ్డాది జెడ్పీ హైస్కూలు యువకులకు ఆర్మీ అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్థానిక అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 7వతేదీన శ్రీకాకుళంలో ఆర్మీ సెలక్షన్స్ ఉన్నందున యువకులకు రన్నింగ్‌పై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. తాము నిర్వహించే 400 మీటర్ల అవగాహనా ర్యాలీ ఆర్మీ సెలక్షన్స్‌కు వెళ్ళే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సెలక్షన్‌కి వెళ్ళే యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విస్తారంగా వర్షాలు

ఎస్.రాయవరం : మండలంలో విస్తారంగా కురిసిన వర్షాలకు చెరువులు, కాలువలు, పల్లపు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఉపమాక చెరువు పూర్తిగా నీటితో నిండింది. నక్కపల్లి రాజీవ్‌నగర్ కాలనీ నీటితో నిండిపోయింది. కార్యదర్శి ప్రభు, నాయకులు నానాజీ కాలనీని పర్యటించి కాలువలు తవ్వించి నీరు దిగువకు వెళ్ళేలా తగు చర్యలు చేపట్టి అక్కడ ప్రజలు ఇబ్బంది లేకుండా చేశారు.

### చోడవరం శివాలయం నవగ్రహదేవాలయంలో
## నేడు శనిత్రయోదశి పూజలు

చోడవరం : చోడవరం పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలోని నవగ్రహదేవాలయంలో నేడు(శనివారం) త్రయోదశి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్ తెలిపారు. కృత్తిక, రోహిణి, మృగశిర, వృషభరాశి, మూల-పూర్వాషాడ- ఉత్తరాషాడ,ధనురాశివారు, ఉత్తర-హస్త-చిత్త-కన్యా రాశివారు, శ్రణం-ధనిష్ట-మకర, విశాఖ-అనురాధ-జ్యేష్ట-వృశ్చిక రాశివారు తదితర నక్షత్రములు, రాశులవారు దోశ వివారణకు నవగ్రహ పూజలు నిర్వహిస్తున్నాయన్నారు.

### ప్రజలకు పరిశుభ్రమైన
## త్రాగునీరు అందించాలి : కిరణ్ బేడీ



యానాం : యానాం నియోజకవర్గంలో ప్రజా పనుల శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పరిశుభ్రంగా అందించాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి ప్రజా పనుల శాఖ అదికారులను ఆదేశించారు స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో ఇన్ ఛార్జ్ పరిపాలనాధికారి గౌరీ సరోజ ఆధ్వర్యంలో అధికారులతో కలసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లెప్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ సమస్యలు పరిష్కరించే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ప్రజలు అందించిన వినతిపత్రాలు మేరకు ప్రతి శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు కిరణ్ బేడి పుదుచ్చేరి ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ఇటీవల నిర్వహించిన యానాం పర్యటనలో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ మేరకు పర్యటనలో భాగంగా ప్రజలు వందలాది సమస్యల వినతి పత్రాలను ఆమెకు అందించారు. శుక్రవారం పరిశీలించారు సుమారు 15 సంస్థలకు చెందిన ప్రతినిధులు అందించిన వినతిపత్రాలను కిరణ్‌బేడీ పరిష్కరించే దిశగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఇందులో భాగంగా ప్రధానంగా త్రాగు నీరు సమస్యలు పరిష్కరించే విధంగా ప్రజా పనుల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు అదేవిధంగా దళితులకు ప్రభుత్వం అందించే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని విన్నవించగా వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్పి రచన సింగ్ ,ఈ ఈ రామదాసు, లంక విద్యాసాగర్, లంక లోవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెదముషిడివాడను సందర్శించిన అన్నంరెడ్డి



పరవాడ : పరవాడ మండలము పెద ముషిడి వాడగ్రామాన్ని శుక్రవారము పరవాడమండల వైసిపి ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్ రాజ్ సందర్శించారు. పంచాయితీ కార్యదర్శి యస్ .ప్రసన్నకుమార్ సారద్యంలో గ్రామంలోగల చెత్తచెదారాలును శుభ్రము చేశారు. కాలువల్లో బీచింగ్ పౌడర్ తో శుభ్రము చేసారు. అనంతరము అజయ్ రాజ్ మాట్లడుతూ గ్రామాభివృద్ధి వైసిపి ప్రభుత్వము తోనే సాద్యపడుతుందనీ అన్నారు. పరిసరాలు పరిశుభ్రముగా ఉంచాలనీ అదికారులుకు సూచించారు.ఈకార్యక్రమంలో ఒమ్మి అర్జున్, దేముడు, వినోద్, అప్పారావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంఘం అనేది ఏ ఒక్కరి సొత్తు కాదు



### మాజీ అధ్యక్షులు రేషిపూడి రమణ

సబ్బవరం : కాపు సంఘం అనేది ఓ ఒక్కరి సొత్తు కాదు మాజీ కాపు సంఘం అధ్యక్షులు రేషిపూడి రమణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి కార్యాలయంలో ప్రెస్‌మీట్ జరిగింది. ఈ ప్రెస్‌మీట్‌లో రేషిపూడి రమణ, కరణం రామునాయుడు, గవర అప్పారావు కాపు నాయకులు పాల్గొని వారు మాట్లాడుతూ కాపు సంఘం అనేది ఏ ఒక్కరి సొత్తుకాదని, ఏ పార్టీకి సంబంధించినది కాదని వారన్నారు. మండల తూర్పు కాపులంతా టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మోపాడ గంగరాజును కాపు సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 3 నెలల క్రితం గొట్టివాడలో సాలాపు వెంకటేశ్వరరావు నివాసంలో కర్రి బాబుని తూర్పు కాపు సంఘ అధ్యక్షునిగా ఎన్నుకుని సెక్ర టరీగా రేషపూడి రమణను సెక్రటరీగా ఎన్నుకుని సంఘ సభ్యులను కూడా నియమించామన్నారు. అర్థాంతరంగా నాలుగు రోజులు క్రింద సాలాపు వేంకటేశ్వరరావు, తుంపాల అప్పారావు, వేరొకరిని తూర్పు కాపు సంఘం అధ్యక్షునిగా నియమించడం సమంజసం కాదని వారన్నారు. ఇది ఎంత మాత్రం సబబు కాదని దీన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మండలంలో ఉన్న కాపులను అంతా సమావేశపరిచి అందరికి ఆమోద యోగ్యమై వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ఒకే కులంలో రెండు సంఘాలుగా ఉండకూడదని, ఇది రాజకీయ సమస్యగా మార్చవద్దని వారు ఆరోపించారు. కాపుల అభివృద్ధికి అంతా పాటు పడాలని వారు కోరారు. కొత్త సంఘాన్ని మేము ఆమోదించామన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి బంగారు నాయుడు, దుర్గి నాయుడు, పొట్నూరు అప్పారావు, ఆకుల గణేషు, కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వండి



కొయ్యూరు : మండల కేంద్రంలో ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలంటూ టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎన్ వి వి ప్రసాద్ ర్యాలీ చేశారు . గత నాలుగు నెలల నుండి, ఇసుక రవాణా ను నిలిపి వేయడంతో, భవన నిర్మాణాలపై పై ఆధారపడి న,కార్మికులు, నానా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే భవన నిర్మాణాలు కూడా నిలిచిపోయాయని, దీంతో భవన నిర్మాణాల యజమానులు, భవన నిర్మాణాలపై ఆధారపడిన కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంటూ, ఇసుకపై ఎటువంటి అభ్యంతరాలు లేకుండా అటు కార్మికులను, ఇటుభవన నిర్మాణాల యజమానులను ఆదుకోవాలంటూ, నినాదాలు చేసుకుంటూ, రాజేంద్రపాలెం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కొర్రు రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి వరాల బాబు, మేడి బోయిన చిన్న, తోట దొరబాబు, సిపిఐ పార్టీ నేత గండేపల్లి నూకరాజు తో పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు వరి పంట ముంపునకు గురి



పెద్దాపురం : అకాల వర్షాలకు పెద్దాపురం మండలంలో వరి పంట ముంపుకు గురి అవ్వడం జరిగిందని, దీనివల్ల వరి పంటకు నష్టం కలిగే అవకాశం ఉందని మండల వ్యవసాయశాఖ అధికారిణి ద్వారకాదేవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.కోతకు ముందు మరియు తర్వాత యాజమాన్య పద్ధతులను పాటించడం వలన ఈ నష్టాలని కొంతమేర తగ్గించవచ్చని తెలిపారు. వీటిలో ముందుగా నీటమునిగిన పంట పొలాల్లో నీటిని తీసివేయాలని, ఐదు కేజీల కళ్ళు ఉప్పు 100 లీటర్ల నీటిలో కలిపి కట్టలు కట్టిన పంట కంకులపై పిచికారీ చేస్తే ధాన్యం గింజ మొలక రాకుండా మరియు రంగు మారకుండా ఉంటుందని తెలిపారు. రైతులం దరూ ఈ జాగ్రత్తలను పాటించి తమ పంట నష్టాలను కొంత మేరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ రోజు కాండ్రకోట పరిధిలో గల పెద్దాపురంకు చెందిన ముప్పన ప్రకాష్ రైతు యొక్క నీట మునిగిన పంటను ఆమె పరిశీలించడం జరిగిందని తెలిపారు.

## మానవ ధృక్పథంతో షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్ నిర్వహించండి

### - ఏకసభ్య షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్ రాష్ట్రస్థాయి మోనిటరింగ్ కమిటీ ఛైర్మన్ జె.పి.శర్మ

విశాఖపట్నం : షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్ ను మానవతా ధృక్పథంతో నిర్వహించాలని ఏకసభ్య కమిటీ ఛైర్మన్ షెల్టర్ ఫర్ హోంలెస్ రాష్ట్రస్థాయి మోనిటరింగ్ కమిటీ జె.పి.శర్మ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. విశాఖ నగరంలో 8 షెల్టర్ ఆఫ్ అర్బన్ హోంలెస్‌లను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ జిల్లా కేంద్రంలో అర్బన్ లోకల్ బాడీలు షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్ ఏర్పాటు చేయడం ద్వారా వలస కార్మికులు, వృద్ధులు, గృహాలు లేనివారికి స్వాంతన చేకూర్చడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. విశాఖనగరంలో మరో 8 షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని జివియంసి కమిషనర్ డా॥జి.సృజనను కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో 200 షెల్టర్లు నిర్వహించవలసి ఉండగా 110 ఏర్పాటు చేసారని, వాటిలో 78 షెల్టర్లు పూర్తి స్థాయిలో సక్రమంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో అనగా చీఫ్ సెక్రటరీ, అర్బన్ లోకల్ బాడీ, జిల్లా కలెక్టర్ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి సమీక్షించవలసి ఉందని వెల్లడించారు. నిరాశ్రయులకు వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. శ్రీకాకుళం, విజయనగరాల్లో బుధ, గురువారాల్లో సమీక్షలు నిర్వహించినట్లు వివరించారు. ఇర్ఫాన్ బాషా, (మెప్మా) వెంకటేశ్వరరావు, జి.వి.యం.సి. కమీషనర్ డా॥ జి.సృజన, నిరాశ్రయులకు ఆశ్రయం ఏర్పాటు, ప్రస్తుత స్థితిగతుల గురించి వివరించారు.

## గ్రామ వాలంటరీలు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే పాల్గుణ

### - భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు.... - 100 మంది టీడీపీ చిలకలు వైసీపీ గూటిలో చేరిక....



అరకులోయ : అరకులోయ నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం ఏపిడీవో ప్రాంగణంలో జరిగిన భహిరంగ సమావేశంలో ముఖ్య అథిదిగా అరకులోయ ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ పాల్గొని అధికారులకు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు గ్రామ వాలంటరీలు గ్రామస్థులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి.ఎల్ల వేలలా ప్రజల సమస్యలు పరిష్కారం విధంగా చూడాలని అన్ని పథాకాలు ప్రజల వద్దకు చేరేలా చూడాలని అన్నారు.అలాగే ధీర్ఘ కాలిక వ్యాధి గ్రస్తులు ఎవరైన ఉంటే నా వద్దకు సమచారం అందించి తెస్తే పూర్తి వైద్యం అందించే బాధ్యత నాది అని చెప్పారు.ఈ సభ అనంతరం ప్రజల సమస్యలు వినతి పత్రాలు స్వీకరించి తమ సమస్యలు పరిష్కారం దిశలో కృషి చేస్తాను అన్నారు. ఈ సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు సర్పంచులు సుమారు 100 మందికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించడం జరిగింది.

## కార్పొరేటు లుక్ వచ్చేలా గ్రామ సచివాలయాలు

### - వేములపూడి లో జిల్లాలోని ఆదర్శంగా ఏర్పాటు - ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు .
### - ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, పంచాయతీ కార్యదర్శి.



నర్సీపట్నం : జిల్లాలోని అన్ని గ్రామ సచివాలయంలకు ఆదర్శంగా నూ ముందుగానే మండలంలోని వేములపూడి గ్రామ సచివాలయం కి కార్పొరేట్ లుక్ వచ్చే విధంగా ఫర్నిచర్ ను ఏర్పాటు చేశారు. ప్రతి ఉద్యోగికి ఎవరి క్యాబిన్ వారికి ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సుమారు రెండు లక్షల 80 వేల రూపాయలు ఖర్చు చేసి ఇవన్నీ సమకూర్చినట్లు ఎంపీడీవో యన్. జయమాధవి విజయభాను ప్రతినిధికి తెలిపారు. ముఖద్వారం ప్రారంభంలోనే పంచాయతీ కార్యదర్శి డిజిటల్ అసిస్టెంట్ ఉంటారన్నారు. సచివాలయం వద్దకు వచ్చిన దరఖాస్తు మిగతా ఉద్యోగులు పంపుతారని చెప్పారు. గ్రామంలోని ప్రతి రోజు సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మంచి ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా కార్యాలయాన్ని తీర్చిదిద్దడంలో పంచాయతీ కార్యదర్శి దేవాడ సంజీవరావు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు అన్నారు. ఉద్యోగులంతా పల్లెటూర్లలో ఎలా ఉంటుందో అని భయపడ్డారు , అయినప్పటికీ ఇక్కడ వాతావరణం చూసి ఎంతో ఆకర్షితులయ్యారు. మండలానికి 47 మంది సచివాలయ ఉద్యోగులు ఇప్పటివరకుకేటాయించబడ్డారు. 40 మంది శిక్షణ పూర్తిచేసుకున్నారు.

# వరద బాధిత ప్రాంతాలు పరిశీలించిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : చోడవరం పట్టణంలోని ద్వారకానగర్, బాలాజీ నగర్‌తో పాటు మండలం లోని లక్ష్మీపురం లక్ష్మీదేవి చెరువు పంటకాలు, గవరవరం కాజ్‌వేను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కోతకు గురైన కాలువలు, పంటలకు సంబంధించిన నివేధి కను అధికారులు సిద్దం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రవి కుమార్, ఎంపీడీవో దుర్గా శ్యామ్ సుందర్, ఈవోపిఆర్‌డి, ఛైతన్య, ఇరిగేషన్, వ్యవ సాయశాఖ అధికారులు వైసిపి నాయకులు పల్లా నరసింగరావు, చోడ వరం టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, మారిశెట్టి శ్రీకాంత్, ఓరుగంటి నెహ్రూ, మాజీ ఎంపిటీసీ సభ్యులు సూరిశెట్టి నాగదుర్గ గోవింద, అంభేరుపురం నాయకులు శరగడం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీపురంలో వరద పరిస్థితులపై స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అధికారులు

# యానాంలో ఇష్టారాజ్యంగా సాగుతున్న మద్యం షాపులు

యానాం : యానాంలో మద్యం షాపులు తమ అమ్మకాలను ఇష్టారాజ్యంగా సాగిస్తున్నా సంబందిత అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరం. ప్రక్కన గల ఆంధ్రప్రదేశ్ లో మద్య నియంత్రణలో భాగంగా మద్యం షాపులు తగ్గించడం, పర్మిట్ రూమ్లు తీసివేయడం, నిర్దిష్ట సమయాలు నిర్ణయించడంతో మద్యం త్రాగేవారు యానాం రావడం జరుగుతోంది. దానిని ఆసరగా చేసుకొని యానాం మద్యం షాపులు ఎమ్.ఆర్.పి. ధరల కంటే అధికంగా అమ్మడం, నిర్దిష్ట సమయాలు లేకపోవడంతో షాపులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు జరుపుతున్నారు. అలాగే ఏ షాపులోను మద్యం ధరల పట్టిక లేకున్నా, సమయ పాలన పాటించకున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. అమ్మిన దానికి బిల్లులు కూడా వ్రాసి యివ్వడంలేదు. దీనివలన దిగువ మద్యతరగతి వారు కూలి, నాలి చేసి సంపాదించినదంతా మూడు వంతులు మద్యపానానికే ఖర్చు పెట్టడంతో చాలా కుటుంబాలు ఈమద్యం మహమ్మారికి బలైపోతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. కాబట్టి యానాంలో నిర్దిష్ట సమయాలు, ధరల పట్టికలు ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులు దపి పెటవలసిన అవసరం ఉంది. లేదంటే యానాం, పరిసర ప్రాంత దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఈమద్యం మహమ్మారికి బలైపోతూనే ఉంటాయి.

## వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక

# టీడీపీ నాయకుల విమర్శలు



భీమునిపట్నం : స్థానిక అవంతీ కార్యాలయంలో శుక్రవారం వై.సి.పి మహిళా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేసం లో గురువారం టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళా రూరల్ అధ్యక్షురాలు లీలావతి ఇసుక గురించి మాట్లాడిన మాటలను తీవ్రం గా ఖండించారు, రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఇసుక గూర్చి ప్రణాళిక రూపొందించి, ప్రజలకు తక్కువ ధరకు అందించాలనే సంకల్పముతో వెళ్తుంటే ఈ లోపు ఇతర రాష్ట్రాల నుండి వర్షాలు తదుపరి మన రాష్ట్రంలో వర్షములు పడడము, ప్రజలందరూ సంతోషము వ్యక్తం చేస్తుంటే, భూ గర్భ జలాలు సమృదిగా వస్తుంటే, ఈ నది జలాలు ప్రవహించడము గత ఐదు సంవత్సరాలలో ఎప్పుడు చూడని విధంగా ప్రవహిస్తుంటే, రిజర్వాయర్లు అన్ని నిండుతుంటే, ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్ ని కొనియాడుతుంటే, టిడిపి పార్టీ నాయుకులు ఓర్వలేక పోతున్నారని. మీలాంటి వారిని ప్రజలు కన్నెర్ర చేసి మూలని కూర్చోమని చెప్పినా ఏ పని పాటు లేక తగదు నమ్మ అని ఎందుకు అరుస్తున్నావో తెలియడం లేదని, వాగుడు తగ్గించు కుంటే చాల మంచిదని లీలావతి కి హితబోధ చేశారు. నవరత్నాలలో భాగంగా ప్రజలు మన్ననలు జగన్ పొందుతుంటే ప్రజల ఆనందముని వెక్కిరిస్తున్నారంటే, మీ టిడిపి పార్టీ ఇంకొక 20 సంవత్సరాలు అయిన అదోగతి పట్టక తప్పదు అన్నది గ్రహించుకోవాలని. మైక్ దొరికింది కదా అని ఇష్టమొచ్చినట్లు అవాకులు, చవాకులు మానుకోవాలని, ఇష్టాను రీతిలో నదులలో ఇసుకలు త్రవ్వి ప్రజలకు త్రాగునీటికి సమస్యలు తెచ్చిన టి డి పి ప్రభుత్వం వలన రాష్ట్రం అదోగతి పట్టిందనేది మర్చిపోయి, ఏదో రకముగా విమర్శించడం తగదని ప్రజలు మీ పార్టీ మీద మొన్న ఎన్నికలలో కన్నెర్ర చేయడం చూసారు. గాని, ఈ సారి ఎక్కడ తొక్కాలో, ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచుతారని తెలియుజేసారు. ఈ సమావేశం లో సి.హెచ్. ప్రమీల, జీరు సుజాత, బి. రాజేశ్వరి, జే.పద్మ, పి.స్వర్ణలతలు పాల్గొన్నారు.

# 10రోజులలో ఉచిత ఇసుక పాలసీని ప్రకటించాలి : మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : 10 రోజులలో వైస్సార్సీపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని ప్రకటించక పోతే కార్మికులకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని, అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్ధానిక నాలుగు రోడ్ల జంక్షన్‌లో శుక్రవారం భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన, నిరసన దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ భవనాలు, కూల్చడం, సంక్షేమ పధాకలు రద్దు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఎమ్మెల్సీజగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక కొరత సృష్టించి, కార్మికుల కడుపు కొట్టారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్దులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వలనే ఇసుక కొరత ఏర్పడిందన్నారు. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం హాయంలో ఉచితంగా ఇసుకను అందిస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక సరఫరా రద్దు చేసి, లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారని అన్నారు. ప్రభుత్వ విదానాలకు నిరసనగా వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి అక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకు వినతిపత్రం అందజేసారు. విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ నారాయణరావు, కొణతాల వెంకటరావు, కొణతాల నూకునాయుడు, ధనాల విష్ణుచౌదరి, వేగి గోపీ, కాంద్రేగుల సతీష్, కోట్ని బాలాజీ, శెట్టి వెంకటరమణ, సుంకర చంటి పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు కీలకం

## నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు



నాతవరం : ప్రధాన కూడళ్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అక్రమ రవాణాతో పాటు దొంగతనాలు కూడా నివారించడానికి దోహదపడతాయని నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు చెప్పారు. నాతవరం ప్రధాన కూడలిలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, వర్తక సంఘం సహకారంతో ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలు భాగస్వాములే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాల నివారణకు ఉపయోగపడతాయన్నారు. అలాగే వాణిజ్య సముదాయాలు, బ్యాంకుల వద్ద కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు అదుపునకు దోహదపడతాయన్నారు.

# కొట్టుకుపోయిన కాజ్‌వే – రాకపోకలకు అంతరాయం



దేవరాపల్లి : గిరిజన గ్రామాలకు ముఖద్వారమైన దేవరాపల్లి కి రాకపోకలు నిలిచిపోయాయి. రైవాడ జలాశయం నుంచి గురువారం వరద నీరు విడుదల చేయడంతో దేవరాపల్లి కి అనుకోని ఉన్న శారదా నదిపై తాత్కాలికంగా నిర్మించిన కాజేవే కొట్టుకు పోయింది. దీని వలన రెండు మండలాల పరిధిలో ఉన్న సుమారు 200 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. శుక్రవారం జలాశయం లో వరద నీరు స్వల్పగా తగ్గడంతో దిగువకు విడుదల చేసిన వరద నీటిని జలాశయం అధికారులు తగ్గించారు. ఈ కాలిబాట ద్వారా రాకపోకలు సాగించిన గిరిజనులకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయి. ప్రతి యేట వర్ష కాలంలో ఈ పరిస్థితి దాపురిస్తుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే శారదా నదిపై శాశ్వత పరిష్కారం కోసం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. నిర్మాణ పనులు కూడా 80 శాతం పూర్తయ్యాయి. వంతెన ఇరువైపులా రోడ్డు నిర్మాణానికి కొంత ఆటంకం ఏర్పడడంతో నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయి. మరలా కాజేవే పునర్నిర్మాణ పనులు ప్రారంభించే వరకు తమకు ఈ బాధలు తప్ప వని స్థానికులతో పాటు, గిరిజనులు వాపోతున్నారు. వరద నీరు తగ్గుముఖం పట్టడంతో శారదా నదిలో చేపలు వేట జోరందుకుంది.

ఈ వారం రోజులుగా జరిగిన చేపల వేటలో స్థానికులు నిమజమయ్యారు. శుక్రవారం ఈ ప్రాంతం అంతా చేపల సందడి నెలకుంది.

# ఎస్సీ బాలుర డిగ్రీ వసతిగృహానికి సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ



పెద్దాపురం : పట్టణం సుధా కాలనీ శివార్లలోని ఎస్సి బాలుర డిగ్రీ వసతి గృహ సముదాయాన్ని గత మాసంలో పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్లు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందిని చూసిన ఆర్డీవో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మండలం లోని జి.రాగంపేటలో ఉన్న సెవెన్ హిల్స్ ఫ్యాక్టరీ ఎండి పసల పద్మ రాఘవరావు దాతృత్వంతో హాస్టల్ కు 3 సీలింగ్ ఫ్యాన్లు బహుకరించడం జరిగింది. ఈ ఫ్యాన్లు శుక్రవారం సాయంత్రం ఆర్డీవో ఛాంబర్ లో హాస్టల్ విద్యార్థులకు ఆర్డీవో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో ఫ్యాన్లు బహుకరించిన సెవెన్ హిల్స్ ఎండి, యాజ మాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రామ చంద్రరావు, హెచ్‌డబ్ల్యూఓ కొండలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింహగిరిపై పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం




సింహాచలం: సింహగిర పై దేవస్థానం ఈఓ ఎం.వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో దేవస్థానం కి చెందిన సిబ్బందితో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు శుభ్రత లో భాగంగా గంగదార వద్ద గల భవనం పైన మరియు ధార ప్రవహించు ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పీకి ప్రాంతమంతా చీపుర్లతో శుభ్రం చేశారు అనంతరం గంగదార ప్రవహించు ప్రాంతంలో విగ్రహాలను ఈ ఓ స్వయంగా శుభ్రం చేసి సిబ్బందికి ప్రేరణగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఏఈఓ పులి రాంబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో నవంబర్ 30వ తేదీన

## 'స్పోర్ట్స్ న్యూట్రిషన్ అండ్ యోగా ఫర్ బెటర్ పెర్‌ఫార్మెన్స్'పై జాతీయస్థాయి వర్క్‌షాపు





విశాఖపట్నం : స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఆవరణలో నవంబర్ 30వతేదీన 'స్పోర్ట్స్ న్యూట్రిషన్ అండ్ యోగా ఫర్ బెటర్ పెర్‌ఫార్మెన్స్' అనే అంశంపై జాతీయస్థాయి వర్క్‌షాపును నిర్వహిస్తున్నామని డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగా ధిపతి, వర్క్‌షాపు కన్వీనర్ అయిన డా.టి.శేషులత తెలియ జేశారు. 37 సం॥రాలుగా ఈ కళాశాలలో పనిచేస్తూ అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని, దేశం నలు మూలల నుండి డెలిగేట్స్, రీసెర్చ్ స్కాలర్స్, క్రీడాభిమానులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని వర్క్‌షాపును విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ డా.సిస్టర్ షైజి కోరారు. ఈ కార్యక్రమంలో డా.శేషులత, సిస్టర్ షైజి, లక్ష్మీ, రమణి, ప్రభ, ప్రవీణ్ పాల్గొని బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ వర్క్‌షాప్ వలన క్రీడాభిమానులు లబ్ధి పొందుతారని డా.వి.కె.జయలక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, భూషణవతి, హరిణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే అమర్‌నాథ్



అనకాపల్లి : గత మూడు రోజులుగా కురిసిన బారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను ఎమ్మెల్యే అమర్‌నాథ్ శుక్రవారం పర్యటించారు. దీనిలో భాగంగా మండలంలో వెంకుపాలెం, తగరంపూడి, సీతానగరం, కుంచంగి, మెట్టపాలెం, సుందరయ్యపేట, తదితర గ్రామాల్లో పర్యటించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాల వర్షాల కారణంగా ముంపుకు గురైన వరి చెరుకు పంటలను గుర్తించాలని, అధికారులను ఆదేశించారు. అలాగే ఎంత మేర వరి చెరుకు పంటలు నీట ముని గాయి. వాటికి సంబంధించిన నష్ట అంచనా లను రూపొందించాలని అధికారులు సూచించారు. పంట నష్టం యొక్క అంచనాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని, పంట నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదు కోవడం జరుగుతుందని ఈ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గొర్లి సూరిబాబు, రాష్ట్ర కార్యదర్సి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైసీపీ నాయకులు తదితరుల ఆడారి సూరిబాబు, కోటిశ్వరరావు, గంగుపాం మహేష్, బాదం హరికృష్ణ, పల్లెల శివ, తదితరులు పాల్గొన్నారు.

# మిరియాం చిల్డ్రన్స్ హోమ్ 50వ వసంతాల వేడుక



అమలాపురం: మిరియాం చిల్డ్రన్స్ హోమ్ 1969వ సంవత్సరంలో దేవుని ప్రణాళిక ప్రకారం స్థాపించబడిందని రెవ. కార్ల్ డేవిడ్ కొమానపల్లి తెలిపారు. స్థానిక మిరియాం కళాశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో కార్ల్ డేవిడ్ మాట్లాడారు. దైవజనులు బిషప్ ఎర్నెస్ట్ ,రేచల్ జ్యోతి కొమానపల్లి సమాజములో గల అనాథ, నిరుపేద పిల్లలకు తిండి, బట్ట, విద్య ఉచితంగా అందించాలనే సదుద్దేశ్యముతో మిరియాం చిల్డ్రన్స్ హోమ్‌ను ఇద్దరు పిల్లలతో స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ హోమ్ ను మరియు ఇతర సంస్థలను నడిపించడానికి కావలసిన ఆర్థిక సహాయం కొరకు అమెరికాకు తిరిగి వెళ్ళి అక్కడ ఉద్యోగములు చేయుచూ వచ్చిన డబ్బును అమలాపురంలోని సంస్థలను నడిపించుటకు ఉపయోగించరని, వారు అక్కడ ఉన్న కారణాన్ని బట్టి అమలాపురం సేవా పరిచర్యలు దైవజనులు పాస్టర్ పి.యల్.పరంజ్యోతి ఆధ్వర్యములో నడిచింద న్నారు. రెవ. కార్ల్ డేవిడ్ కొమానపల్లి అమెరికాలో వారి విద్యను పూర్తి చేసుకొనిన తరువాత తన సోదరుడు బిషప్ ఎర్నెస్ట్ కొమానపల్లి కి సహకరించాలనే ఉద్దేశ్యముతో వచ్చి అమలాపురంలోని పరిచర్యల అభివ ృద్ధికి, అప్పటినుండి ఇప్పటివరకూ సంస్థల పురోభివ ృద్ధికి ఎంతగానో క ృషిచేశారని ఆయన వివరించారు. అమలాపురం కేంద్రంగా మిరియాం చిల్డ్రన్స్ హోమ్ కాకుండా మన్నామినిస్ట్రీస్, పరంజ్యోతి ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, రెవ.కె.యస్. "జోసఫ్ మెమోరియల్ హాస్పటల్ సంస్థలను స్థాపించి వాటి ద్వారా, మిరియాం ఎయిడెడ్ ప్రైమరీ, హైస్కూల్, మిరియాం కాలేజీ, మిరియాం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, పరంజ్యోతి పబ్లిక్ స్కూల్, పరంజ్యోతి జూనియర్ కాలేజీ, జ్యోతి ఐ.టి.ఐ, విలస హాస్పటల్,న్యూలైఫ్ సెంటర్, మిరియాం కేంపస్లోని హాస్పటల్, మన్నా బైబిల్ స్కూల్ మొదలగు అనేక బ్రాంచిలు స్థాపించి విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. మిరియాం చిల్డ్రన్ హోమ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక మన్నా జూబ్లీ చర్చిలో నవంబర్ 9న జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి వినిపే విశ్వరూప్, పార్లమెంటు సభ్యులు శ్రీమతి చింతా అనూరాధలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారన్నారు. ఈ వేడుకలలో విద్యార్ధులు, సిబ్బంది వారికి తెలిసిన పూర్వ విద్యార్థులకు తెలియజేసి కుటుంబములతో కలసి పాల్గొనాలని ఆయన కోరారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



కాకినాడ : ఆయుర్వేద వైద్య పితామహుడు ధన్వంతరి జయంతి వేడుకలు స్థానిక గాంధీభవన్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా.ఐ.వెంకట రత్నం మాట్లాడుతూ జననం నుండి మరణం వరకు మధ్యలో వచ్చే వ్యాధులకు తగిన ఆయుర్వేద వైద్య విధానాలు, మందులు అందించిన ధన్వంతరి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారని పేర్కొన్నారు. అల్లోపతి వైద్యం పూర్వ కాలం నుండి ఉందన్నారు. నాయి బ్రాహ్మణ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరపల్లి గోపాలకృష్ణ మాట్లాడుతూ ధన్వంతరి జయంతి సందర్భంగా తమ జాతిరత్నాలు వైద్య ప్రముఖులను సత్కరించటం జరిగిందన్నారు. నాయి బ్రాహ్మణులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తొలుత ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో తానాపు ఆదినారాయణ,డా.కస్తూరి,డా. వెంకట్రావు,డా.రామ్ కిషోర్,గుంటూరు సత్యనారాయణ,డా.ఎస్.కె. తాతారావు, పలువురు పీఎంపీ లు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల హవా



అమలాపురం: నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్టు (కెఎటి) జాతీయ స్థాయిలో మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల్లో జరిగే ఈ అత్యున్నత పరీక్షలో స్థానిక అమలాపురంలోని శ్రీ చైతన్య-1 నుండి 30 మంది విద్యార్థులు మొదటి దశలో ఉత్తీర్ణులు అయ్యి రెండవ దశ పరీక్షకుఅర్హత సాధించారని ప్రిన్సిపాల్ వసు తెలిపారు.
అలాగే జాతీయ స్థాయిలో జరిగే ఈ పరీక్షలో కొంతమంది మాత్రమే ఉత్తీర్ణులవుతారని, ఉత్తీర్ణులయిన మొత్తం విద్యార్థులలో 46శాతం శ్రీ చైతన్య విద్యార్థులే కావడం ఆనందదాయకమని అన్నారు. దీనికి శ్రీ చైతన్య అవలంభిస్తున్న విద్యావిధానం, ఉపాధ్యాయులు కృషి అని , ఈ విజయంతో మరింత మంది విద్యార్థులను ఇటువంటి జాతీయ స్థాయి పరీక్షలకు తయారు చేయడానికి ఉత్సాహాన్ని కలిగించారని, విద్యార్థులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో రెండవ దశలో చక్కని విజయం సాధించాలని డీన్ టి శ్రీనివాస్, ఎఓ రాంబాబు, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి జి శ్రీనివాసరావు, డిప్యూటీ డీన్ జానకీరామ్, టెన్త్ ఇన్‌ఛార్జి ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులను కోరారు.

# ఏపీ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాజేష్



కాకినాడ : ఏపీ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ధూళిపుడి రాజేష్ ఎంపికయ్యారు.ఉభయగోదావరి జిల్లాల బిల్డింగ్ కాంట్రాక్టర్ల సమావేశం శుక్రవారం స్థానిక జికె రెసిడెన్సీలో జరిగింది.సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షునిగా ఆర్. వి.రాయణం, కార్యదర్శిగా పి.సత్యనారా యణ, ఉపాధ్యక్షులుగా ఆర్.ఎస్.శాంతారాం, ఇ.వెంకట్, ఎన్. సాయి భాస్కరరావు, బి వి.సుబ్బరాజు, సహకార్యదర్శులుగా వి.కాళీ,సిహెచ్.సురేష్, కోశాధికారిగా ఎన్.సుబ్రహ్మ ణ్యం,సభ్యులుగా ఎన్. ప్రసాద్, పిఆర్కే. వర్మ, వై.ప్రకాశరావు, డి.వి.జి. బెనర్జీ, ఎన్.వెంకటేశ్వ రరావు, ఎన్నికయ్యారు.

# మహిళా వైద్యురాలిపై దాడి కేసులో నిందితులకు జైలు శిక్ష

కాకినాడ: మహిళా వైద్యురాలిపై దాడి చేసిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితులైన వైద్యునికి , న్యాయవాదికి ఏడాది జైలు శిక్ష , రూ.5వేలు జరిమానా విధిస్తూ 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కంటిపూడి శ్రీహరి గురువారం తీర్పు వెల్లడించారు.ఏపీపీ అప్పారావు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరుకి చెందిన డా.పి.సుధాకర్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా చేస్తున్నాడు.అతని స్నేహితుడు ఆగ్నేయరాజు భీమవరం లా కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ న్యాయవాదిగా చేస్తున్నాడు.అయితే ఆగ్నేయరాజు భార్యకు ఆరోగ్యంబాగోలేని కారణంగా ఆమెను కాకినాడ జీజీహెచ్‌కి 2016లో చేర్పించారు.అతని స్నేహితుడు డా.సుధాకర్ గతంలో కాకినాడ జీజీహెచ్‌లో పని చేయడంతో ఇక్కడి వైద్యులతో మాట్లాడటానికి వచ్చారు.జీజీహెచ్‌కి వచ్చీ రాగానే జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్న డా.ఎస్.అరుణకుమారి కుర్చీలో అనధికారికంగా కూర్చుని హడావుడి చేసారు.దీంతో డా.అరుణ కుమారి తన ఫోన్‌లో వీడియో తీసింది.దీంతో సుధాకర్,ఆగ్నేయరాజు ఆమెపై దాడి చేసి ఆమెను కొట్టి ,ఫోన్ లాక్కుని విసిరేశారు.దీంతో ఆమె వన్ టౌన్ పోలీసులకు పిర్యాదు చేసింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కోర్టు విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితులకు ఇద్దరికీ ఏడాది జైలు,రూ.5వేలు జరిమానా విధించారు.

# ఏకరూప దుస్తులు పంపిణీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక మండల పరిషత్ మోడల్ పాఠశాల నందు పిఎంసి సభ్యుల సమక్షంలో శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మెన్ శ్రీమతి గుద్దటి.దేవీ పార్వతి,వైస్ చైర్మెన్ పేకేటి.నాగ శేషు,కో ఆప్టెడ్ సభ్యులు దడాల.సతీష్ మరియు వైసీపీ నాయకుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా మరియు ఇతర పిఎంసి సభ్యులు, గ్రామస్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.జి.వి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు ది.30-10-2019 తేదీన ఉదయం 7-30 ని.లకు లెక్కించుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు,గ్రామస్థులకు తెలియజేయుడమైనది.

## సత్యదేవుడ్ని దర్శించిన అపోలో హాస్పిటల్స్ సీఈవో



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని అపోలో హాస్పిటల్స్ రీజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధీర్ ఎమ్ డిజ్జికర్ శుక్రవారం శ్రీ స్వామివార్ని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.అనంతరం ఈవో త్రినాధరావు స్వామివారి ప్రసాదమును.జాపికను అందజేశారు.

## పారదర్శకంగా అంగన్‌వాడీ ఎంపిక

### ఆర్.డి.వో ఎ.జి. చిన్నికృష్ణ



కాకినాడ: సామర్లకోట, పిఠాపురం ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు నందలి అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు పోస్టులకై శుక్రవారం కాకినాడ ఆర్డీవో కార్యాలయము నందు ఆర్డీవోఎ.జి.చిన్నికృష్ణ సమక్షములో సదరు పోస్తులకు దరఖాస్తు చేసికొన్న అభ్యర్ధులకు ఇంటర్వ్యూలు నిర్వహించడమైనది. కాకినాడ ఆర్డీవో ఎ.జి.చిన్నికృష్ణ మాట్లడుచూ పిఠాపురం ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు నందు 37 అంగన్‌వాడి సెంటర్లకు సంబంధించి సహాయకుల పోస్టులకు 136 ధరఖాస్తులు అదేవిధముగా సామర్లకోట రూరల్ ఐ.సి..డి.ఎస్ ప్రాజెక్టులోగల సామర్లకోట రూరల్,కాకినాడ రూరల్, పెదపూడ ప్రాజెక్టులో గల 20 సహాయ పోస్టులకు గాను 122 ధరఖాస్తులు వచ్చియున్నవని సదరు అంగన్ వాడి సహాయకుల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించడమైనదని కాకినాడ ఆర్డీవోఎ.జి.చిన్నికృష్ణ తెలిపియున్నారు.ఈ ఇంటర్వ్యూలు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఐ.సి..డి.ఎస్.డి.సుఖజీవన్ బాబు,జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా.మల్లిక్,సామర్లకోట ఐ.సి..డి.ఎస్. ప్రాజెక్టు అధికారి జి.ఉషా, పిఠాపురం ఐ.సి..డి.ఎస్. ప్రాజెక్టు అధికారి జె.జెస్సీ లారెన్ తదితరులు పాల్గొన్నారు.

# అయినవిల్లి స్వామివారి హుండీ ఆదాయం రూ.13.95లక్షలు

అమలాపురం: తూర్పు గోదావరి జిల్లా, అయినవిల్లి మండలం మరియు గ్రామములో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి తారకేశ్వరరావు తెలిపారు. 43 రోజులకు గాను హుండీలు ద్వారా రూ.13,32,197/-లు మరియు అన్నదానము హుండీ ద్వారా రూ.62,945/-లు వెరసి మొత్తము హుండీ ఆదాయము రూ.13,95,142/-లు వచ్చిందన్నారు. అమలాపురం సబ్ డివిజన్ తనిఖీదారు జి. సత్యవరప్రసాద్ పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం జరిగిందన్నారు. గుడిమెల్లంక గ్రూప్ దేవాలయములు ఇ.ఓ, బి.వీర వెంకటేశ్వర రావు, అల్లవరం గ్రూప్ దేవాలయములు ఇ.ఓ అన్నవరం , గ్రామ పెద్దలు, భక్తులు, సేవాదళ సభ్యులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించిన జి.యస్.టి కమిషనర్ శ్రీహరిరావు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వార్ని జి.యస్.టి కమీషనర్ ఎమ్ శ్రీహరి రావు శుక్రవారం శ్రీ స్వామివార్ని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆయనకు ఆలయ మర్యాదలతో దేవస్థానం ఏఈవో ప్రసాద్,సూపరిం టెండెంట్ అనకా పల్లి. ప్రసాద్, గొల్లు.సత్య నారాయణ ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కోంపెల్ల.మూర్తికుచిబోట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో వీ.త్రినాథరావు, ఏసి రమేష్ బాబు, ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

# ముంపు బారిన పడిన వరి చేల రైతులకు సూచనలు ఇచ్చిన వ్యవసాయాధికారి ప్రసాద్

అమలాపురం: అమలాపురం మండలంలోని జనుపల్లి, నల్లమిల్లి గ్రామాలలోని పంచాయితీలను సందర్శించి రైతు బరోసా లిస్టులు, రైతులకు జమ అయిన లబ్ధిదారుల లిస్టులను జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు కెఎస్‌వి ప్రసాద్ తనిఖీ చేశారు. నల్లమిల్లి గ్రామంలో రైతులతో ముంపు బారిన పడిన వరి పొలాలను పరిశీలించి ముంపు బారిన పడిన వరి చేలు నీరు దించిన తరువాత కుచ్చులు క్రింద కట్టుకొని మళ్ళీ పాయలు క్రింద తీసి గాలి, వెలుతురు తగిలేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అలాగే ఒక్క లీటరుకి 2 ఎంఎల్ క్యాకొనోల్ తెగులు మందును పిచికారి చేయాలన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా గ్రామపంచాయితీలతో లబ్దిదారులు మరిఅయు రిజెక్టటెడ్ లిస్టులు ప్రదర్శించారు. రైతు సోదరులు వాటిని చూసుకోవాలని, మిగిలిన రైతులు ఎవరైనా ఉంటే సాధికార సర్వే జరగనవి, వెబ్ ల్యాండ్ సరిగా లేనవి రెవిన్యూవారిని సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎ ఎస్ మాధవరావు, ఎడిఎ ఎం.ఎ షంషీ, మండల వ్యవసాయాధికారి కె ధర్మప్రసాద్, విఎఎ నవీన్, సందీప్, రైతులు అప్పారి వెంకట రమణ, వాకపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలి

### - ఆచార్య దుగ్గిరాల విశ్వేశ్వరం



విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ వారి ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం వాగ్గేవి స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థుల్లో ఉన్న మేధాశక్తిని పెంపొందించేందుకుగాను భారత్ కో జానో క్విజ్ పోటీలను నిర్వహించినాము. నగరానికి చెందిన పలు విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని క్విజ్ పోటీలలో తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర విశ్వ కళా పరిషత్ విశ్రాంత ఆచార్యులు ఆచార్య డా దుగ్గిరాల విశ్వేశ్వరం జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకొని ప్రతిభ కలిగిన విద్యార్థులుగా రాణించాలన్నారు. ప్రతి విద్యార్థి సంస్కారంతో మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన బివిపి జాతీయ స్థాయి ఉపాధ్యక్షులు రమేష్ చంద్ జైన్ మాట్లాడుతూ భారత వికాస్ పరిషత్ జాతీయ స్థాయిలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను తెలిపారు. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.వి.పి. దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి ఎం.వి.వి. సత్యనారాయణ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని దాన్ని వృథా చేసుకోకుండా సద్వినియోగపరచుకొని అత్యున్నతమైన స్థానాలను అధిరోహించాలని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. విశిష్ట అతిథులుగా విశ్వనాథ ఫణీంద్ర, బి.వి.పి. రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, సంస్థ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, బివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. జగదీష్ ప్రసాద్ విద్యార్థులచే క్విజ్ పోటీలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ నగర శాఖ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎం.ఎస్.ఎల్. శైలజ, కోశాధికారి పి. భాస్కరరావు, బి.వి.పి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, కమిటీ ప్రతినిధులు భారత వికాస్ పరిషత్ నగర శాఖ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ హితంగా దీపావళి జరుపుకుందాం:డా కె.రవిశంకర్

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య విధ్యప్రాంగణంలో గల ఆదిత్య కాలేజ్‌ఆఫ్ ఫార్మసి కళాశాల యందు ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో ఫార్మసి కళాశాలల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డా.కె.రవిశంకర్ అధ్యక్షతన కాలుష్య రహిత దీపావళి పర్యావరణానికి శ్రేయోదాయకం అని పిలునిస్తూ ప్రత్యేక కార్యక్రమం జరిగింది.
విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కొరకు వారివారి పరిసర ప్రాంత ప్రజలకు ఎకో దీపావళి, గ్రీన్ దీపావళి పట్ల అవహగాన కలిగించాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డా.రవిశంకర్ మాట్లాడుతూ దీపావళి ఇది కొందరి పండుగ కాదు ప్రపంచవ్యాప్తంగా ఎందరో ఆనందోత్సహాలతో జరుపుకొనే పండుగ ఆనంద దీపావళి ,మరి ఈ ఆనంద దీపావళి సర్వ మానవాళికి శ్రేయోదాయకంగా నిలవాలంటే ప్రకృతి ప్రేముకులు తమ వంతు బాధ్యతగా వాతావరణం కాలుష్యం కాకుండా మంచి ఆలోచనతో ముందుకు సాగాలని కాలుష్య రహిత శబ్దరహిత దివ్యమైన భవ్యకాంతుల దీపావళి జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ ఎకో దీపావళి గ్రీన్ దీపావళితో ప్రక ృతిని పరిరక్షిందాం...అని పిలుపునిచ్చారు.పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్మాట్లాడుతూ దీపావళి అనగా దీపాల వరుస ఎంతో సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో జరుపుకొనే ఈ పండుగను ప్రజలంతా ఆర్భాటాలకు తావీయకుండా పర్యావరణ హితంగా వృథా ఖర్చులు తగ్గిస్తూ విషపూరిత రసాయనాలు వినియోగించి తయారు చేసే టపాసులు వాడరాదని,వాయుకాలుష్యం, శబ్దకాలుష్యం చేస్తూ వాతావరణానికి ఎటువంటి ముప్పు వాటిల్లకుండా ఉండే విధంగాఆనందభరిత ఉత్సాహభరిత తేజోవంతమైనదీపావళిని జరుపుకుందామన్నారు.మనవల్ల పరిసరాలకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా దీపావళిని ఆస్వాదిద్దాం అని గంగాధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ వి.రవిశంకర్ ఉపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగవరం పోర్టు రోడ్డు వైజంక్షన్‌ను అభివృద్ధి చేస్తా

**జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన**



విశాఖపట్నం: గాజువాక ఐదవ జోన్ గంగవరం పోర్టు రోడ్డును, వై. జంక్షన్‌ను అభివృద్ధి చేయనున్నట్లు జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన పేర్కొన్నారు. గంగవరం పోర్టు సి.ఇ.ఓ నండూరి సాంబశివరావు, వైస్ చైర్మన్లు ఎల్.పి.ఎస్. నాయుడు, బాలకృష్ణలతోపాటు జి.వి.ఎం.సి. ఎస్ఇ గణేష్, జోనల్ కమిషనర్ శ్రీధర్, ఎఎంఓహెచ్ డా॥ లక్ష్మి తులసి, ఇఇలు వేణుగోపాల్, మురళీకృష్ణలతో పోర్టు రోడ్డును, వై.జంక్షన్‌ను శుక్రవారం ఆమె సందర్శించారు.

గంగవరం పోర్టు సిఇఓ ఎన్. సాంబశివరావు పోర్టు రోడ్డును అభివృద్ధి చేయాలని, పాట్‌హోల్స్ లేకుండా చూడాలని కమిషనర్ డా॥ జి. సృజనను కోరారు. అందుకు సానుకూలముగా ఆమె స్పందించారు. పోర్టు రోడ్డులో మొక్కలను పోర్టు నాటుతుందని సిఇఓ హామీని ఇచ్చారు. ఏది ఏమైనా నగర సుందరీకరణ, పచ్చదనానికి, స్వచ్ఛ విశాఖకు కృషి చేస్తున్న కమిషనర్ డా॥ సృజనను సి.ఇ.ఓ అభినందించారు.

# జిల్లాలో వైయస్సార్ నవోదయం, ఆదర్శం అమలు

## జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్

విశాఖపట్నం : ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న వైయస్సార్ నవోదయం, వైయస్సార్ ఆదర్శం పథకాలను జిల్లాలో అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ తెలిపారు. కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి తీసుకున్న రుణాలతో ప్రారంభించిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఖాయిలా పడకుండా ఉండేందుకు వైయస్సార్ నవోదయం పథకం ద్వారా రుణ పునర్నిర్మాణ పథకమే నని చెప్పారు. ఈ పథకం అమలు చేసే పరిశ్రమలను, గుర్తించాలన్నారు. చిన్న పరిశ్రమలకు ఆర్థికంగా సహాయ సహకారాలు ఇచ్చినట్లయితే ఎంతోమంది చిరుద్యోగులు లబ్ధి పొందుతారు అన్నారు. ఈ పథకం అమలుకు ప్రత్యేక అధికారులతో కూడిన ట్రస్ట్ కమిటీ ని నియమిస్తామన్నారు.

అదేవిధంగా వైయస్సార్ ఆదర్శం పథకంలో స్వయం ఉపాధి పథకాలు ద్వారా ఆరువేల ట్రక్కులను అందించాలన్నారు. బీసీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్ రుణాల ద్వారా యువతను ఎంపిక చేసి వారికి ట్రక్కులు చిన్న లారీలు అందించినట్లయితే వచ్చే ఆదాయంతో అభివృద్ధి సాధిస్తారన్నారు. ఏపీఎండీసీ ద్వారా ఇసుక రవాణా, బేవరేజెస్ కార్పొరేషన్, పౌరసరఫరాల సంస్థ రవాణా కాంట్రాక్టులను వీరికి అప్పజెప్పడం జరుగుతుందన్నారు. త్వరలో సరుకులను ఇంటింటికి పంపిణీ చేసే క్రమంలో మూడంచెల రవాణా వ్యవస్థ ఉండబోతుంది అన్నారు.

ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, వడ్డెర తదితర 14 రకాల కార్పొరేషన్లు ఫెడరేషన్ ల ద్వారా అందించే రుణాలను గూర్చి, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు స్వయం ఉపాధి పథకాల గురించి కలెక్టర్ సమీక్షించారు. వివిధ పథకాల క్రింద అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కార్పొరేషన్ల కింద ఇచ్చే రుణాల లో 50 శాతం వరకు సబ్సిడీ ఉంటుందని, కాబట్టి బ్యాంకర్లు వీరికి రుణాలు మంజూరు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ రామలింగేశ్వరరాజు, బీసీ కార్పొరేషన్ ఈ డి పెంటోజీ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శాంత లక్ష్మి బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

### జగదాంబ థియేటర్‌లో సందడి చేసిన

# రాజుగారి గది-3



విశాఖపట్నం : నగరంలోని జగదాంబ థియేటర్‌లో శుక్రవారం రాజుగారి గది-3 చిత్రం హీరో అశ్విన్ సందడి చేశారు. అశ్విన్ హీరోగా ఓంకార్ దర్శకత్వం వహించిన 'రాజుగారి గది 3' చిత్రం గత శుక్రవారం విడుదల అయిన విషయం తెలిసిందే. స్థానికంగా జరిగిన ఒక కార్యక్రమంలో హీరోతో పాటు బాలాజీ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్ సురేష్ రెడ్డి, జగదాంబ థియేటర్ మేనేజర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకులతో హీరో అశ్విన్ మాట్లాడుతూ.. రాజుగారి గది-3 చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షక దేవుళ్లకు మీడియా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంతో తాను మంచి మాస్ ఇమేజ్ సొంతం చేసుకున్నానని అన్నారు. చిత్రంలో కామెడీ బావుందని, కుటుంబ సమేతంగా చూసేలా తెరకెక్కడంతో.. అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. చిత్రంలో హీరోయిన్‌గా తమన్నా నటించి ఉంటే మరింత హైప్ వచ్చి ఉండేదని అభిప్రాయపడ్డారు.

# బుమ్రాకు ప్రతిష్టాత్మక పురస్కారం

టీమిండియా స్పీడస్టర్ జస్ప్రిత్ బుమ్రా , బ్యాట్స్‌వుమన్ స్మృతి మంధాన ప్రతిష్టాత్మక విజ్డెన్ ఇండియా అల్మానక్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారాలకు ఎంపికయ్యారు. మొత్తం ఐదుగురికి ఈ పురస్కారం లభించగా అందులో ఇద్దరు భారతీయులు ఉండడం విశేషం. మిగతవారిలో ఫఖర్ జమాన్ (పాకిస్తాన్), దిముత్ కరుణరత్నే (శ్రీలంక), రషీద్ ఖాన్(అఫ్ఘనిస్తాన్) లకు పురస్కారం వరించింది. ఇక దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో డబుల్ సెంచరీ సాధించిన మాయంక్ అగర్వాల్‌కు కూడా అరుదైన గౌరవం దక్కింది. 2019-2020కి గానూ 7వ విజ్డెన్ వార్షిక పబ్లికేషన్‌లో మయాంక్ కథనాలు ప్రచురితమయ్యాయి.

కాగా, విజ్డెన్ పురస్కారానికి ఎంపికైన మూడో భారత మహిళా క్రికెటర్‌గా స్మృతి మంధాన నిలిచారు. ఇంతకు ముందు మాజీ కెప్టెన్ మిథాలిరాజ్, దీప్తి శర్మ ఈ ఘనతను సాధించారు. అలాగే దిగ్గజ ఆటగాళ్లైన గుండప్ప విశ్వనాథ్, లాలా అమర్‌నాథ్‌లు విజ్డెన్ ఇండియా హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు సంపాదించారు.

# కావాలి ఉచిత ఇసుక.. పోవాలి ఇసుక మాఫియా

## నిరసన తెలియజేసిన తెలుగు తమ్ముళ్లు.. నిరాహార దీక్ష, ధర్నాలతో దద్దరిల్లిన విశాఖ నగరం



విశాఖపట్నం : రాష్ట్రంలో దుర్యోధన పాలన సాగుతోందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. ఇసుక కోసం ఆందోళన చేసే దుస్థితికి కారణం ముఖ్యమంత్రి జగనేనని ఆయన అన్నారు. ఏపీలో ఇసుక కొరత వ్యతిరేకిస్తూ నగర తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం 'కావాలి ఉచిత ఇసుక.. పోవాలి ఇసుక మాఫియా' నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై వైసీపీ ప్రభుత్వతీరు విమర్శించారు. ఆయన మాట్లాడుతూ, రాజధాని, పోలవరం సహ అసలు ఏ విషయం పైన ముఖ్యమంత్రికి స్పష్టత లేదని, అవగాహన రహిత పాలనకు పరకాష్ట వైసీపీ పాలన అన్నారు. ఇసుక కోసం నిరసన చేసే దుస్థితికి రావడం దురదృష్టకరమని, తన రాజకీయ చరిత్రలో ఇసుక కోసం చేయడం తొలిసారని విమర్శించారు. ఇసుక నూతన విధానాలతో లక్షలాది మంది కార్మికులు ఉపాధి పోయి రోడ్డున పడ్డారని, అనాలోచితంగా ఎవరి మాట వినకుండా తానే ఒక అహంకారిగా వ్యవహరిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారని అయ్యన్న విమర్శించారు. రాష్ట్రాన్ని అధోగతిపాలుచేస్తు న్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ జలాశ్రయాలలో ఇసుక తవ్వకోమని ఆదేశాలు ఇచ్చారని, దాని వల్ల అనర్ధాలు జరుగుతాయని తెలియదా? అని ఎద్దేవా చేశారు. రాజధానిపై సొంత బంధువును కమిటీ మెంబరుగా వేసుకున్నారని, ఆ కమిటలోని వ్యక్తి చంద్రబాబు 35 వేల కోట్లు అవినీతి చేశారని ఆరోపించడం హాస్యస్ప దమన్నారు. ప్రభుత్వం ఒక పక్క 9 వేల కోట్లు ఖర్చుపెట్టి పనులు చేశామని వాదిస్తే, 35 వేల కోట్లు చంద్రబాబు ఎలా అవినీతి చేశారని అంటారని అయ్యన్న ప్రశ్నించారు. పోలీసులే ఆటోలకు వైసీపీ స్టిక్కర్లు అంటించడం, జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అంటే కూడా కేసులు పెట్టే లా వ్యవహరిస్తూంటే ప్రజాస్వామ్యం ఎక్కడిది అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఈ సందర్భంగా మెడలో ఇసుక మాల వేసుకుని టీడీపీ నేతలు నిరసన దీక్ష చేపట్టారు. టీడీపీ నేతలు రిలే నిరాహారదీక్ష ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి బండారు సత్యనారాయణ. టిడిపి శాసన సభ్యులు, వాసుపల్లి గణేష్ కుమార్, పివిజి ఆర్ గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీని వాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదితరులు పాల్గొని ఇసుక నూతన పాలసీ విధానంపై జరుగుతున్న నష్టాలపై మాట్లాడారు. 41వ వార్డు టీడీపీ యువ నాయకుడు కార్తీక్ (కుట్టా) ఇసుక కొరతను తీర్చి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావా లన్నారు. నష్టపో యిన భవన నిర్మాణ కార్మికులకు నష్టపరిహారం చెల్లించి, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పుచ్చా విజయ్ కుమార్, విల్లూరి చక్రవర్తి, బైరెడ్డి పోతన్నరెడ్డి, సనపల పాండు, బొచ్చా రామిరెడ్డి, 15వ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మి శివప్రసాద్, కోటేశ్వరరావు, శంకరరావు, గంట్యాడ శంకరరావు, ఈతలపాక సుజాత, చిన్నరెహ్మాన్, సత్యనారాయణ, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్లకార్డులతో నిరసన తెలియజేశారు.

# నగరానికి చేరుకున్న గాంధీజీ సంకల్ప యాత్ర



వన్‌టౌన్ : విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గమునకు చేరిన గాంధీజీ 150వ జయంతి సంకల్ప యాత్ర (150 కిలో మీటర్ల పాదయాత్ర). దిగ్విజయముగా ప్రజల మరియు కార్యకర్తల సహకారంతో 10వ రోజుకు చేరుకుంది. గాంధీజీ 150వ జయంతి సందర్భముగా 150 కిలో మీటర్ల పాదయాత్ర విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గములో బివికె కాలేజ్ నుండి పూర్ణా మార్కెట్ మీదుగా వన్ టౌన్, కనకమహాలక్ష్మి దేవాలయం మీదుగా కలెక్టర్ ఆఫీస్ మరియు రాజస్థాన్ వారి ఫంక్షన్ హాల్ వరకు జరిగింది.

ఒక సారి వాడి పారవేసే ప్లాస్టిక్ ను వాడడం వలన వచ్చే ఇబ్బందులను పాదయాత్ర ద్వారా ప్రజలను కలుసుకొని వారికి వివరించడం, అలాగే నీటిని పొదుపుగా ఎలా వాడాలి, ఎలా భూమిలోనికి ఇంకేలా చేయాలని, అలాగే స్వచ్ఛ ఇండ్లు, స్వచ్ఛ వార్డులు, స్వచ్ఛ పరిసరాలు వలన కలిగే ప్రయోజనాలు వాటిని పాటించడం వలన ఆరోగ్యం ఎలా పరిరక్షించుకోవచ్చో ప్రజలకు విద్యార్థులకు వివరిస్తూ వారు పాటిస్తున్న మంచి విషయాలు తెలుసుకుంటూ పాదయాత్ర శుక్రవారం బి వి కె కాలేజ్, ద్వారకా నగర్, డైమండ్ పార్క్, దొండపర్తి, అల్లిపురం మెయిన్ రోడ్, రాజేశ్వరి థియేటర్, దుర్గా లమ్మ టెంపుల్, పూర్ణ మార్కెట్, జగన్నాధ స్వామి టెంపుల్, మధ్యాహ్నం లంచ్ బ్రేక్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, టౌన్ హాల్ రోడ్, ఎస్ కె ఎం ఎల్ టెంపుల్, +శింప్త్రఖ్రీఖ హాస్పిటల్ జంక్షన్, ఏ వి ఎన్ కాలేజ్ జంక్షన్, రెల్లి వీధి జంక్షన్, కలెక్టర్ ఆఫీస్, కేజీహెచ్ డౌన్, దండు బజార్, జిల్లా పరిషత్, రాజస్థానీ సాంస్కృతిక మండలి వరకు సాగింది. 10వ రోజు పాదయాత్రలో ప్రకృతి ప్రేమికులు, గాంధీజీ అభిమానులు, వివిద జిల్లాల బీజేపీ సీనియర్ నాయకులు మరియు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు,జిల్లా మహిళా మోర్చా కార్య కర్తలు సీనియర్ బిజెపి కార్యకర్తలు, శివాజీ రాజ్ బహదూర్, రంప చోడవరం మాజీ ఎమెల్యే సత్యనారాయణ, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు లోకుల్ గాంధీ, విశాఖపట్నంలోని బిజెపి శ్రేణులు, ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ సింహాద్రి, మరియు దక్షిణ నియోజకవర్గములో ఉన్నటువంటి వివిద కాలేజీల విద్యార్థులు కలిసి పాదయాత్రకు సంఘీబావం తెలిపారు.

### విశాఖ వేపగుంట జీవీఎంసీ జోన్ సిక్స్ ఆఫీస్‌లో

# ఏసీబీ దాడులు...

రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ తీ.ఐ సుధాకర్....

15000 రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు....

అరై సుధాకర్ ని ఆరా తీస్తున్న ఏసీబీ అధికారులు.....



విశాఖ క్రైమ్ : విశాఖలో మరో అవినీతి త్రిమింగలం ఎసిబి అధికారులు చిక్కింది. జివిఎంసి అర్.ఐ 15 వేలు లంచం తీసుకుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు అధికారులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏ.సి.బి. ట్రాప్ లో రోజుకో అవినీతి అధికారులు చిక్కుతున్నారు. కాసులకు కక్కుర్తి పడి అడ్డంగా బుక్కయి పోతున్నారు. కటకటాల వెనక్కి వెళ్లి ఊచలు లెక్కపెడుతున్నారు. ఈ కోవలోకే వొచ్చి జివిఎంసి 6 వ జోన్ అర్.ఐ. అడ్డంగా దొరికి పోయాడు. 15 వేలు లంచం తీసుకుంటూ ఉండగా ట్రాప్ చేసి పట్టుకున్నారు అధికారులు. గోపాలపట్నం , ఎల్లపువానిపాలెం, గణేష్ నగర్ కు చందిన వనజాక్షి అనే మహిళకు కొంత భూమి ఉంది. ఆ సైట్ కు సంబంధించి పన్ను వేయించుకొనుటకు జివిఎంసి కి దరకాస్తు చేసుకుంది. దీనిని పరిశీలించిన జివిఎంసి 6 వ జోన్ ఆర్.ఐ. సుధాకర్ పన్ను వేయాలంటే 15 వేలు లంచం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. చాలరోజులుగా తిరిగిన ఆమె అంత సొమ్ము ఇచ్చుకోలేక ఏ.సీబీని ఆశ్రయించింది. ఈ రోజు ఉదయం గోపాలపట్నం రైతు బజార్ వద్దకు వొచ్చి 15 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు ట్రాప్ చేసి ఆర్.ఐ. ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎసిబి డిఎస్పీ రంగరాజు తెలిపారు.

# బాబుతో కుమ్మక్కు రాజకీయాలు మానండి

## రాష్ట్ర వైకాపా అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ



విశాఖపట్నం : జనసేన నేత గాజువాకలో పోటీ చేసిన పవన్ కల్యాణ్ ఓటమి తర్వాత తనకు ఓట్లు వేసిన యాభై ఎనిమిది వేలమందికి ముఖం చూపలేదని కొండా రాజీవ్ విమర్శించారు. శుక్రవారం విశాఖలోని మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఇసుకమీద లాంగ్ మార్చ్ చేస్తానని, ఏ ముఖం పెట్టుకు వస్తారని ప్రశ్నించారు. అమ్మకు అన్నం పెట్టనివాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాన న్నాడు అన్న సామెత పవను సరిపోతుందన్నారు. విశాఖ వచ్చేముందు పవన్ గాజువాక, భీమవరం వెళ్లి తనకు ఓట్లు వేసిన వారిని కలిస్తే బాగుంటుందన్నారు. ఏపీలో ఎప్పటినుంచో పవన్, చంద్రబాబులు కుమ్మక్కు రాజకీయాలు నడుపుతున్నారనీ, పవన్ తెలుగుదేశం వర్కింగ్ ప్రెసిడెంట్ లా మారాడనీ ఎద్దేవా చేశారు. భీమ వరం, గాజువాకలో చంద్రబాబు, మంగళగిరి, కుప్పంలో పవన్ కల్యాణ్ ప్రచారాలు చేయకపోవటానికి కుమ్మక్కు రాజకీయాలు కారణమని చంద్రబాబే బయట పెట్టుకున్నా రని వ్యాఖ్యానించారు. వేల పుస్తకాలు చదివాననే పవన్ కల్యాణ్ కి ఇంటర్వ్యూకీ, అపాయింటుమెంటుకీ తేడా తెలీకపోవటం విచారకరమన్నారు. అమిత్ షా ఎపి ముఖ్యమంత్రితో 45 నిమిషాలు చర్చలు జరిపితే చంద్రబాబుకి కడుపు మండిందనీ, వెంటనే ఆయన దత్తపుత్రుడైన పవన్ రంగంలోకి దిగి ఈ సమావేశం మీద విమర్శల దాడి ప్రారంభించారని అన్నారు. పవన్ కల్యాణ్ నిర్మాణ కార్మికుల మీద కపట ప్రేమ మాని తన పార్టీ నిర్మాణం మీద దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. ఇటీవలే ఎఇపి వైకాపా అధికార ప్రతిధిగా నియమితులైన తనకు ఈ అవకాశం ఇచ్చిన జగను, విజయసాయిరెడ్డికి, సహకరిస్తున్న వారికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి పేర్ల విజయ చంద్ర, మొల్లి అప్పారావు, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి రామ జోగి, పార్టీ ముఖ్య నాయకులు చిన్న దాస్, బోని శివ రామకృష్ణ, షరీఫ్, శ్రీనివాసగౌడ్, ఆల్ఫా కృష్ణ, కాలిందసి రెడ్డి, బాక్కి శ్యాంకుమార్ రెడ్డి, కే.రామన్న పాత్రుడు, జీలకర్ర నాగేంద్ర, జగదీష్ రెడ్డి, శ్రీదేవి వర్మ, చొక్కర శేఖర్ పాల్గొన్నారు.

# బ్యాంక్‌లో కొదవ పెట్టిన బంగారు ఆభరణాల వేలం ప్రారంభం



సింహాచలం : 72 వ వార్డు పరిధి ది అడివివరం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (కోపరేటివ్ బ్యాంక్) మెయిన్ బ్రాంచ్ ప్రహ్లాధ పురం మరియు వేపగుంట ఎక్స్‌టెన్షన్ బ్రాంచ్‌లో 31 మార్చి 2016 వరకు కొదవ పెట్టి విడిపించని బంగారు ఆబరణాలు వేలం శుక్రవారం సింహాద్రి కళ్యాణ మండపంలో ప్రారంభం కాగా ఈ వేలం పాటలో పాటదారులు భారీగా పాల్గొని వస్తువులను సొంతం చేసుకున్నారు. ఈ వేలం పాటలో వస్తువులను పాడుకున్న పాటదారులుకు కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కర్రి స్వామి వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 29 తేదీ వరకు జరుగుతుందని, పాటలో పాల్గొన దలచిన వారు 5,000 దరవాత్తు చెలించి పాల్గొన వచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ బంటుబిల్లి మహేష్, రాజనాల సత్యారావు, లోగిశ గణేష, కొలుసు గురునాథ్, ఇతర డైరెక్టర్లు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com